
# ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
ఖమ్మం
KHAMMAM
సోమవారం 24 నవంబరు 2025




ఈస్ట్ మారేడుపల్లిలో ఘనంగా భద్రాద్రి రామయ్య కళ్యాణం 7

సమాజ సంఘటనలే నా కథలకు ఆధారం
బాల కవి ఆవుల పోతురాజు


## చరిత్రలో నిలిచిపోయేలా..

- చారిత్రాత్మక విశ్వవిద్యాలయం ఏర్పాటు
- డిసెంబరు 2న సీఎం చేతుల మీదుగా 'ఎర్త్‌సైన్సెస్' ప్రారంభోత్సవం
- అనంతరం కళాశాల ప్రాంగణంలో బహిరంగ సభ
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల



ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల

కొత్తగూడెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : చరిత్రలో నిలిచిపోయేలా చారిత్రాత్మకమైన డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం ఉంటుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. డిసెంబరు 2న సీఎం చేతుల మీదుగా యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం నిర్వహించబోయే బహిరంగ సభా ఏర్పాట్లను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుమ్మల మాట్లాడుతూ.. గతంలో సింగరేణి సంస్థ నిర్వహించిన స్కూల్ ఆఫ్ మైన్స్ ఏర్పాటు చేయగా.. 1996లో జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల అవసరాన్ని గుర్తించి అన్ని సబ్జెక్టులతో కళాశాలను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాల్లో విశ్వవిద్యాలయాలు ఉండగా.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేని కొరతను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. అందులో భాగంగానే భూగోళానికి సంబంధించి దేశంతోపాటు, ఇతర ప్రపంచ దేశాల్లోనూ పలు యూనివర్సిటీల్లో ఒక్కొక్క సబ్జెక్టుకు ఒక్కొక్క యూనివర్సిటీ మాత్రమే ఉందన్నారు. వాటికి భిన్నంగా ఉండేలా దేశ భవిష్యత్తుతో పాటు, ప్రపంచానికి ఉపయోగపడేలా జియాలజీ, ఎన్విరాన్‌మెంటల్, బయోడైవర్సిటీ వంటి అన్నీ సబ్జెక్టులతో మన్మోహన్‌సింగ్ ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలతో రూపొందించిన ప్రతిపాదనను ప్రభుత్వం నిపుణులతో కలిసి ఆరు నెలలపాటు పరిశీలించి, సాధ్యతా నివేదిక ఆధారంగా సీఎం అసెంబ్లీలో అధికారికంగా ప్రకటించారన్నారు. 'ఖనిజ సంపదలకు పుట్టినిల్లు'గా నిలిచిన కొత్తగూడెం జిల్లా, అరుదైన ఖనిజాల లభ్యతతో ఎర్త్ సైన్స్ యూనివర్శిటీ స్థాపనకు కలిసొచ్చిన అంశంగా పేర్కొన్నారు. యూనివర్సిటీ ఏర్పాటుకు సంబంధించి ఆర్థికపరమైన భారం ఉన్నప్పటికీ సింగరేణి, కోల్ ఇండియా వంటి సంస్థల ద్వారా నిర్మాణం చేయించుకుని.. ప్రపంచ భవిష్యత్తుకు ఉపయోగపడేవిధంగా విద్యావ్యవస్థను రూపకల్పన చేసి దానికి కావాల్సిన పూర్తిస్థాయి (మిగతా 6వ పేజీలో)



# సర్వం సిద్ధం

పంచాయతీ పోరుకు అధికారుల సన్నద్ధం

- బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తి
- ఇప్పటికే ఎన్నికల సిబ్బందికి శిక్షణ పూర్తి
- గ్రామాలపై ప్రధాన రాజకీయ పార్టీల దృష్టి
- పల్లెల్లో ఆశావహుల సందడి

'పంచాయతీ' సమరానికి సర్వం సిద్ధమైంది. ఇప్పటికే ఎన్నికలకు నిర్వహణకు సంబంధించి.. జిల్లా యంత్రాంగం కసరత్తు పూర్తి చేసింది. గత సెప్టెంబరు నెలలోనే ఎన్నికలు జరగాల్సి ఉండడంతో.. అధికారులు చాలా వరకు ఏర్పాట్లను అప్పుడే పూర్తి చేసుకున్నారు. జిల్లాలో 571 పంచాయతీలు ఉన్నాయి. వీటికి మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించేలా సమగ్ర ప్రణాళికలను సిద్ధం చేశారు. ఇందులో భాగంగా పోలింగ్ ఆఫీసర్లు 6258, ఓపీవోలు 7834 మందిని ఉన్నతాధికారులు నియమించారు. వారికి శిక్షణ పూర్తి చేశారు. జిల్లావ్యాప్తంగా 5214 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. జిల్లా పరిధిలో సుమారు 8.02 లక్షల మంది ఈ పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేయనున్నారు.

ఖమ్మం కలెక్టరేట్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికలకు అధికార యంత్రాంగం పెద్ద ఎత్తున కసరత్తు పూర్తి చేసింది. ఇప్పటికే అన్ని సిద్ధం చేసుకొని ఎన్నికల నోటిఫికేషన్‌కు సిద్ధమయ్యారు. సాధారణ ఎన్నికల్లో ఈవీఎంలు వాడుతున్న విషయం తెలిసిందే. కానీ ఈ ఎన్నికల్లో ఇందుకు భిన్నంగా బ్యాలెట్ పత్రాలపై కేవలం ఎన్నికల గుర్తులు మాత్రమే ఉంటాయి. అభ్యర్థులు తమకు కేటాయించిన ఎన్నికల గుర్తులనే ప్రచారం చేసుకోవాలి. అందువల్ల బ్యాలెట్ పత్రాలు నాలుగు నెలల ముందుగానే ముద్రించి పెట్టుకున్నారు. అలాగే ప్రతీ పంచాయతీలోనూ ఒక పోలింగ్ స్టేషన్ ఉంటుంది. సర్పంచ్‌కు ఒక ఓటు, సంబంధిత వార్డు సభ్యుడికి ఒక ఓటు వేయాల్సి ఉంటుంది. అందువల్ల సాధ్యమైనంత వరకూ ఒకే ప్రాంగణంలో పోలింగ్ కేంద్రం ఉండేలా పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. ఎక్కడైనా వసతి లభించకపోతే అక్కడ మాత్రం ఆయా వార్డులకు సంబంధించిన పోలింగ్ బూత్‌లు వేరుగా పెట్టాలని నిర్ణయించారు. ఇందుకోసం బ్యాలెట్ బాక్సులు కూడా అవసరం అవుతాయి. జిల్లాలో 5,214 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. వీటి కోసం మొత్తం 6,258 వేల బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసి పెట్టుకున్నారు. అయితే ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహిస్తుండడం వల్ల తొలి విడతలో ఉపయోగించిన బ్యాలెట్ బాక్సులను మూడో విడతకు ఉపయోగిస్తారు.

### ● ఏకగ్రీవాలకు నజరానా!

ఖమ్మం జిల్లాలో మొత్తం 571 పంచాయతీలు, 5214 వార్డులు ఉన్నాయి. గతంలో మాదిరిగా ఎన్నికలు లేకుండా కొన్ని వార్డులు ఏకగ్రీవం అయ్యే అవకాశం కనిపిస్తుంది. గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అనుభవాలను పరిగణనలోకి తీసుకొని ఈ ఎన్నికల్లో కూడా కనీసం 10శాతం వార్డులు ఏకగ్రీవం అవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నియోజకవర్గంలో ఇప్పటికే ఏకగ్రీవ పంచాయతీలకు రూ. 10లక్షల నజరానా అందిస్తామంటూ ప్రకటించారు. ఇందుకు అనుగుణంగా పంచాయతీలు ఏకగ్రీవ బాట పట్టే ఆస్కారం కనిపిస్తుంది. నామినేషన్ల ఉపసంహరణ నాటికి ఏకగ్రీవమయ్యే పంచాయతీలు, వార్డుల సంఖ్యపై స్పష్టత వస్తుంది. ఆ తర్వాత మిగిలిన పంచాయతీలు, వార్డులకు పోలింగ్ బూత్‌లు, ఇతర ఏర్పాట్లు చేస్తారు.

### ● ఎన్నికల విధుల్లో ఉద్యోగులు

పంచాయతీ ఎన్నికల కోసం జిల్లాల్లో దాదాపు 14,092వేల మంది ఉద్యోగులు అవసరం అవుతారని అధికారులు చెబుతున్నారు. ఇక్కడ కూడా తొలి విడతలో ఎన్నికలు నిర్వహించిన ఉద్యోగులను మూడో విడత ఎన్నికలకు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం ఉద్యోగులకు ఇప్పటికే రెండు, (మిగతా 6వ పేజీలో)

## రిజర్వేషన్లు ఖరారు

- మహిళలకు 260.. జనరల్‌కు 311 సర్పంచ్ స్థానాలు
- వార్డుల్లో 2252 మహిళలకు.. జనరల్‌కు 2962
- గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన కలెక్టర్
- పంచాయతీలకు రిజర్వేషన్లు పూర్తి

ఖమ్మం కలెక్టరేట్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో 571 గ్రామ పంచాయతీలకు 5,214 వార్డులకు రిజర్వేషన్లు ఖరారు చేస్తూ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం సాయంత్రం గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఈ రిజర్వేషన్ల వివరాలను (మిగతా 6వ పేజీలో)

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- ఆ దిశగా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది
- సజావుగా చీరల పంపిణీ చేపట్టాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



మహిళలకు చీరలు అందజేస్తున్న కలెక్టర్

ఖమ్మం రూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని.. అప్పుడే కుటుంబాలు బాగుంటాయని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మహిళల ఉన్నతికి పటిష్ట కార్యాచరణ చేపట్టామన్నారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేటలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల సహాయక సంఘాల మహిళలకు ఆదివారం కలెక్టర్ ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ చీరలను ఇంటింటికీ వెళ్లి అందజేయాలన్నారు. గ్రామాల్లో అర్హులైన వారందరికీ తప్పకుండా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ విషయంలో ఎలాంటి లోటుపాట్లకు తావు ఇవ్వొద్దని స్పష్టం చేశారు. పెట్రోల్ పంపు, సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీకి అద్దె బస్సుల ఏర్పాటు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు వంటి అనేక వ్యాపార అవకాశాలను మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. వారు ఆర్థికంగా ఎదిగే దిశగా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉంటే కుటుంబ వ్యవస్థ బాగుపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందన్నారు. జిల్లాకు ఇప్పటివరకు నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారీగా ఉన్న ప్రత్యేక అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల, గ్రామ మహిళా సమాఖ్యలు, సెర్ప్ సిబ్బందిని సమన్వయం చేసుకుని చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో అర్హులైన మహిళలు మొత్తం 53వేల మందికి చీరల పంపిణీ సజావుగా జరిగే విధంగా అధికారులు చర్యలు చేట్టాలన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్క మహిళకు ఇందిరమ్మ చీరను పంపిణీ చేయడం జరగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో నరసింహరావు, మార్కెట్ ఛైర్మన్ హరినాథబాబు, తహసీల్దార్ రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల చూపు.. మొక్కజొన్న వైపు..

- పత్తి కలిసి రాకపోవడంతో మక్కసాగుకు సిద్ధమవుతున్న అన్నదాతలు
- ఈ ఏడాది 70 వేల ఎకరాల్లో పంట ఉంటుందని అంచనా



కొత్తగూడెం వ్యవసాయం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా రైతులు మొక్కజొన్న వైపు దృష్టి సారిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్నదాతలు పత్తి పంటను ప్రధానంగా వేసుకుంటూ ఇతరత్రా పంటలతో పాటు కూరగాయల సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ ఏడాది జిల్లాలో సుమారు 2.10 లక్షల ఎకరాలలో రైతులు పత్తి వేశారు. పంట వేసిన దగ్గర నుంచి పత్తి తీసేంత వరకూ.. ఏడాది పొడవునా భారీ వర్షాలు కురవడం వల్ల ఆశించిన స్థాయిలో దిగుబడులు రాలేదు. తడిసిన పత్తి మూలంగా అనుకున్న స్థాయిలో ధర కూడా రాలేదు. ఎకరానికి ఐదు క్వింటాళ్ల కంటే పత్తి దిగుబడులు రాకపోవడంతో పెట్టిన పెట్టుబడులు, తెచ్చిన అప్పులు తీరలేదు. ఫలితంగా రైతులు ఆర్థికంగా నష్టపోయారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఆ నష్టాన్ని కొంత మేరకు తగ్గించుకునేందుకు జిల్లా రైతులు మొక్కజొన్న పంటను పండించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

జిల్లాలో ప్రధానంగా కొత్తగూడెం, సుజాతనగర్, జూలూరుపాడు, చంద్రుగొండ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, పాల్వంచ, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, దమ్మపేట, టేకులపల్లి, ఇల్లెందు, గుండాల ఆళ్లపల్లి మండలాలతో పాటు అశ్వారావుపేట, భద్రాచలం పినపాక నియోజకవర్గాల్లో మొక్కజొన్న పంటను వేసేందుకు అన్నదాతలు సిద్ధమయ్యారు. ఈ ఏడాది పత్తి పంట నష్టం వాటిల్లడం వల్ల ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు జిల్లా వ్యాప్తంగా సుమారు 70 వేల ఎకరాల్లో మొక్కజొన్నను పండించేందుకు అన్నదాతలు సిద్ధమయ్యారు. మూడు నెలల్లో మొక్కజొన్న కాపుకు రావడం, మార్కెట్‌లో ధర కాస్త అధికంగా ఉండడం.. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని రైతులు ఈ పంట వైపు ఆసక్తి కనబరుస్తున్నారు. పగటి ఉష్ణోగ్రతలు రావడం, చలిగాలులు వీచడం వల్ల మొక్కజొన్న పంటకు అనువైన పరిస్థితులు కనిపించడంతో రైతులు ఆ పంటపై ఆసక్తి కనబరుస్తున్నారు. ఇప్పటికే జిల్లాలోని పలు గ్రామాల్లో పత్తిని తొలగించి మొక్కజొన్న పంట వేసేందుకు రైతులు దుక్కులు దున్నడానికి సిద్ధమవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పలు ప్రైవేటు ఏజెన్సీ వ్యాపారులు విత్తనాలను అందజేసేందుకు ముందుకొస్తున్నారు. ఎకరానికి మొక్కజొన్న పంట కోసం ఆయా ఏజెన్సీ వ్యాపారులు రూ.30వేల చొప్పున రైతులకు పెట్టుబడి ఇచ్చేందుకు ముందుకొస్తున్నారు. పంట వచ్చిన తర్వాత పెట్టుబడి పెట్టిన ఆయా ప్రైవేట్ ఏజెన్సీ వ్యాపారులే పంటను రైతుల నుంచి కొనుగోలు చేస్తారు. మార్కెట్‌లో ప్రభుత్వం ఏ మద్దతు ధరను ప్రకటిస్తే.. ఆ ధరకే కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

మొక్కజొన్నలో అనేక రకాలుగా విత్తనాలు, మార్కెట్‌లోకి వస్తున్నాయి. తీపి రకం మొక్కజొన్నను నేరుగా మార్కెట్‌లోకి పంపించేందుకు వీలుంటుంది. తీపి మొక్కజొన్న, బేబీ కార్న్ మొక్కజొన్న వల్ల కూడా అధిక లాభాలు గడించేందుకు వీలు పడుతుంది. మొక్కజొన్నల్లో వివిధ రకాల విత్తనాలు మార్కెట్‌లోకి దర్శనమిస్తున్నాయి. దీనిలో 111 రకం, 113,115,117, 191, 121. రకాలతో పాటు స్వల్పకాలిక మొక్కజొన్న పంట పయనీర్ 33.42, కెహెచ్ 5991, టీకేసీ 70-74 , బిస్కో 20టూ 38 విత్తనాలు వేయడానికి రైతులు ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో నీరు ఇంకే నల్లరేగడి నేలలు, ఎర్ర నేలలు, ఒండ్రు నేలలు ఈ మొక్కజొన్న పంటకు అనుకూలంగా ఉంటాయని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. గతేడాది కంటే ఈ ఏడాది మొక్కజొన్న పంటను 20 వేల ఎకరాల్లో అదనంగా రైతులు పండించనున్నారు.


## కొండెక్కిన కోడిగుడ్డు

- రోజురోజుకూ పెరుగుతున్న ధరలు
- రూ. 200లకు చేరిన 30 గుడ్ల ట్రే

7








పోలీసులు అదుపులోకి తీసుకున్న ఇసుక ట్రాక్టర్

## అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణా

- సినీ ఫక్కీలో వెంబడించి పట్టుకున్న అటవీ శాఖాధికారులు

7


## ఒకే రోజు.. గంటల వ్యవధిలో..

- ఈతకెళ్లి.. నీటిలో మునిగి విద్యార్థి మృతి
- మనువడి మరణం తట్టుకోలేక గుండెపోటుతో నాయనమ్మ మృతి
- ఇద్దరి మృతితో అశ్వారావుపేటలో తీవ్ర విషాదం





యశ్వంత్, వెంకమ్మ మృతదేహం

అశ్వారావుపేట రూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : స్నేహితులంతా కలిసి వాగులోకి సరదాగా స్నానానికి వెళ్లగా.. ఈత రాక అందులో మునిగి ఓ విద్యార్థి మృతి చెందగా.. ఈ విషయాన్ని తట్టుకోలేక నాయనమ్మ గుండెపోటుతో మృతి చెందిన విషాద ఘటన జిల్లాలోని అశ్వారావుపేటలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. అశ్వారావుపేట మునిసిపాలిటీ పరిధిలోని దొంతికుంటకు చెందిన గుమ్మళ్ల విజయ్, లిజి దంపతుల చిన్నకుమారుడు యశ్వంత్(15). అశ్వారావుపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. యశ్వంత్ ఆదివారం తోటి స్నేహితులు ఐదుగురితో కలిసి ఆంధ్రాలోని జీలుగుమిల్లి మండలంలో గల సంఘం వాగులోకి స్నానానికి వెళ్లాడు. యశ్వంత్‌తో పాటు మరో ఇద్దరు వాగులో దిగి స్నానాలు చేయగా.. లోతు ఎక్కువగా ఉండడం, ఈత రాకపోవడంతో మునిగి పోయారు. ఒడ్డున ఉన్న వీరి స్నేహితులు గమనించి కేకలు వేయగా.. చుట్టుపక్కల పొలం పనులు చేసే రైతులు, వ్యవసాయ కూలీలు వచ్చి ముగ్గురిని బయటకు తీసుకువచ్చారు. వీరిలో ఇద్దరు ప్రాణాలతో బయటపడగా.. యశ్వంత్ అప్పటికే మృతిచెందాడు. సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు వాగు వద్దకు వెళ్లి మృతదేహాన్ని ఇంటికి తీసుకు రాగా.. కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. అయితే తనకు చేదోడువాదోడుగా ఉండే మనువడి మృతితో నాయనమ్మ వెంకమ్మ(65) తీవ్ర మనోవేదన చెందింది.సాయంత్రం ఆరున్నర గంటల ప్రాంతంలో యశ్వంత్ అంత్యక్రియలు పూర్తిచేశారు. అంత్యక్రియల్లో పాల్గొని ఇంటికి వచ్చిన వెంకమ్మ ఒక్కసారిగా రోదిస్తూ గుండెపోటుకు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఊహించని విధంగా.. గంటల వ్యవధిలో ఒకే ఇంట్లో ఇద్దరూ మృతి చెందటంతో దొంతికుంటలో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి. కుటుంబీకులు, బంధువుల రోదనలు చూపరులతో కంటతడి పెట్టించాయి.

## ఓసీ ఏర్పాటుపై సింగరేణి మల్లగుల్లాలు

- భారీగా పెరగనున్న వ్యయం
- పరిహారమే రూ. 85కోట్ల వరకు అంచనా
- ముందుకు రాని బొగ్గు కొనుగోలుదారులు



మూసివేసిన ఇల్లెందు జేకే 5 ఓసీ

ఇల్లెందుటౌన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : బొగ్గుగనులకు పుట్టినిల్లు అయిన ఇల్లెందు ఏరియాలో నూతనంగా ఓసీ ఏర్పాటుపై సింగరేణి యజమాన్యం మల్లగుల్లాలు పడుతోంది. ఏరియాలో ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తి సాగిన జేకే 5 ఓసీలో బొగ్గు నిల్వలు లేవనే కారణంతో గనిని మూసివేశారు. జేకే 5 ఓసీ విస్తరణతోనే మరో ఓసీ (రొంపేడు)ని ఏర్పాటు చేసేందుకు గత మూడేళ్లుగా సింగరేణి యజమాన్యం ప్రయత్నాలు ప్రారంభించింది. నూతన ఓసీకి పబ్లిక్ హియరింగ్‌తోపాటు ఫారెస్టు అనుమతులు, పర్యావరణ అనుమతుల కోసం ఢిల్లీ స్థాయిలో ప్రాథమిక దశకు వచ్చాయి. అయితే నిర్వాసితులుగా ఓసీ ప్రభావిత ప్రాంతమైన విజయలక్ష్మీనగర్, తిలక్‌నగర్ తదితర ప్రాంతాలను గుర్తించినప్పటికీ.. పూర్తిస్థాయిలో 21ఫిట్‌ను నిర్వాసిత ప్రాంతంగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ 21ఫిట్ పరిరక్షణ కమిటీ పేరుతో ఆందోళనలకు పూనుకుంది. అలాగే ఓసీ పరిధిలో ఉన్న పూసపల్లి భూముల వ్యవహారంలో (మిగతా 6వ పేజీలో)

## ప్రశాంతంగా నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్స్ ప్రవేశ పరీక్ష



పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులకు సూచనలు ఇస్తున్న ఉపాధ్యాయులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ ప్రవేశ పరీక్ష ఆదివారం కొత్తగూడెంలో ప్రశాంతంగా జరిగింది. ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం మంది 758 విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా వీరిలో 43 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఎస్. మాధవరావు తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఈ పరీక్షలు జరిగాయి. జిల్లాలోని కొత్తగూడెం పట్టణంలోని బాబు క్యాంపు ఉన్నత పాఠశాలలోనూ, చుంచుపల్లి ఉన్నత పాఠశాలలో, సింగరేణి ఉన్నత పాఠశాలలోనూ ఈ పరీక్షలు జరిగాయి.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం

» సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట కార్మిక సంఘాల జేఏసీ ఆందోళన



సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న కార్మికులు

కొత్తగూడెం టౌన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): కార్మిక హక్కులను కాలరాసేందుకే కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతూ నాలుగు లేబర్‌కోడ్‌లను తెరపైకి తెచ్చిందని కార్మికసంఘాల జేఏసీ నాయకులు ఆరోపించారు. నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను కాలరాసేందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసీ), సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయుసీ), సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు) నాయకులు వంగా వెంకట్, త్యాగరాజన్, మందా నరసింహారావులు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో లేబర్ కోడ్‌లను అమలు చేస్తే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రధాన కార్మిక సంఘాలను లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమాన్ని నీరుగార్చే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. సింగరేణి కార్మికులు, కార్మిక సంఘాలు అన్ని ఐక్యంగా లేబర్ కోడ్‌లను తిప్పికొడతామని తెలిపారు. కార్మికులు ఆందోళనకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమణమూర్తి,పీతాంబరం, ఆల్బర్ట్, యెర్రగాని కృష్ణయ్య, వై. వెంకటేశ్వర్లు, కమల్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్: ఎన్నో ఏళ్ల తేగాలు పోరటాలు చేసి కార్మికులు సాధించుకున్న హక్కుల చట్టాలని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చిందని జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు ఆరోపించారు. ఆదివారం భద్రాద్రి జిల్లా సీఐటీయూ నాలుగోవ మహాసభలను పట్టణంలోని కిన్నెర కళ్యాణ మండపంలో బ్రహ్మాచారి అధ్యక్షతన జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో 50 కోట్ల మంది కార్మికుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మోడీ ప్రభుత్వం పెట్టుబడి దారులకు అనుకూలంగా లేబర్ కోడ్‌లను అమలులోకి తీసుకొచ్చి కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కోల్పోతున్నారని వాపోయారు. బీజేపీ ప్రభుత్వంలో కార్మికుల వ్యతిరేఖ విదానాలు మితిమీరిపోతున్నాయన్నారు. కార్మికుల చట్టాలకు విగాతం కల్గించే లేబర్ కోడులను రద్దుచేసి వాటి స్థానంలో గతంలో అమలు చేసిన చట్టాలను మాత్రమే తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు, అన్నవరపు కనకయ్య, సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు ఏజే రమేష్, బ్రహ్మచారి, సత్రపల్లి సాంబశివరావు. నెల్లూరి నాగేశ్వరరావు, గద్దల శ్రీనివాసరావు, కొడిశాల రాములు, రుద్ర నాగరాజు, చిట్టిబాబు, నర్సారెడ్డి, పోతురాజు శ్రీనివాసరావు, వేపాకల శ్రీనివాస్, పద్మ, నాగమణి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలను సందర్శించిన న్యాయాధికారులు



కుటీరం వద్ద న్యాయాధికారులు

దుమ్ముగూడెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల రామాలయాన్ని జిల్లా న్యాయాధికారులు కిరణ్‌కుమార్, సరిత, మణుగూరు మెజిస్ట్రేట్ సూరిరెడ్డిలు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా అర్చకులు కిరణ్‌కుమారాచార్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అనంతరం బాపు కుటీరాన్ని సందర్శించి స్థల పురాణాన్ని తెలుసుకున్నారు. సీఐ వెంకటప్పయ్య బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.

## హైబ్రీడ్ సీడ్స్ వ్యవసాయక్షేత్రం పరిశీలన



హైబ్రీడ్ సీడ్స్ వ్యవసాయక్షేత్రాన్ని పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్లు

సుజాతనగర్, నవంబరు 23: సుజాతనగర్ మండలంలోని రవి హైబ్రిడ్ సీడ్స్ వ్యవసాయక్షేత్రాన్ని యువ ట్రైనీ కలెక్టర్లు ఆదివారం సందర్శించారు. రవి హైబ్రిడ్ సీడ్స్ అధినేత మన్నేపల్లి రవి, వారి కుమారుడు హర్షతో కలిసి వ్యవసాయక్షేత్రంలో వివిధ రకాల విత్తన వంగడాల ఆవిష్కరణ పద్ధతులను, విత్తన తయారీకి వారు ఉపయోగిస్తున్న అధునాతన పద్ధతులను పరిశీలించారు. యువ ట్రైనీ కలెక్టర్లు వారికి వచ్చిన సందేహాలను మన్నేపల్లి రవి, వారు కుమారుడు హర్షను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముగ్గురు యువ ట్రైనీ కలెక్టర్లు పాల్గొనడం విశేషం.

## మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలు



క్రీడలను ప్రారంభిస్తున్న అసోసియేషన్ సభ్యులు

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, నవంబరు23(ఆంధ్రజ్యోతి): నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం ప్రకాశం మైదానంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 30, 35, 40, 45, 60, 65, 70, 75, 80 క్యాటగిరిలో పురుష, మహిళలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించగా సుమారు 70 మంది మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతిభ చూపి ఎంపికైన అభ్యర్థులు వచ్చే నెల డిసెంబరు 13, 14 తేదీల్లో కరీంనగర్‌లో జరిగే జాతీయ పోటీలకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మంజిలాల్, ప్రధాన కార్యదర్శి నాగలక్ష్మీ, అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి మహిదర్, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి స్వాతిముత్యం, ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రెటరీ నరేష్, ప్రోకబడ్డీ ప్లేయర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దూదేకుల ముస్లింలు అని రంగాల్లో రాణించాలి

» సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సయ్యద్ పాషా




సమావేశంలో మాట్లాడుతున్న సయ్యద్ పాషా

సుజాతనగర్, నవంబరు 23: దూదేకుల ముస్లింలు అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సయ్యద్ పాషా అన్నారు. ఆదివారం సుజాతనగర్ మండలంలోని వీవీఆర్ గార్డెన్‌లో దూదేకుల, నూర్‌బాషా ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసీం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూదేకుల ముస్లింలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాలను, రుణాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం మన కులస్థులకు ప్రత్యేకంగా అందిస్తున్న స్కాలర్‌షిప్స్‌తో పిల్లలను చదువులో బాగా రాణింపజేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ఫోన్‌లో శుభాకాంక్షలు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ లాల్ జాన్ పాషా, మహిళా అధ్యక్షురాలు షేక్ సభినాబీ, జూనియర్ గద్దర్ బాషా, ఫరీద్, సింగర్ ఫక్రుద్దీన్, మండల అధ్యక్షుడు షేక్ ఖాసీం, పాల్వంచ నాయకులు షేక్ ఖాసీం, షేక్ సమీర్, షనీఫ్, మీరాబీ, కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా సైక్లింగ్ కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

చుంచుపల్లి, నవంబరు23(ఆంధ్రజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఆదివారం ఎన్నికైంది. ఈ ఎన్నికలు కొత్తగూడెం పట్టణంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్ట శంకరయ్య, అబ్జర్వర్‌గా ఐత కిషన్, సంజీవ్, రిటర్నింగ్ ఆఫీసర్‌గా వి.మధుకర్, ఐటీడీఏ అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటనారాయణలు వ్యవహరించారు. నూతన అధ్యక్షుడిగా పి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా ఎండీ బాబ్జి, కార్యదర్శిగా వీవీజీ. కృష్ణ, కోశాధికారిగా కణితి నరేష్‌లను ఎన్నుకున్నారు.

## ఘనంగా రెండు జిల్లాల స్థాయి కళాకారుల వనసమారాధన



మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు

మధిర రూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మధిరలోని శ్రీసీతారామాంజనేయస్వామి కళాపరిషత్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాస్థాయిల వనసమారాధన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మధిర శివారులోని ఆత్కూరు మామిడితోటలో క్లబ్ అధ్యక్షుడు గద్దం సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ వనసమారాధన ఏర్పాటు చేశారు. రెండు జిల్లాల్లోని పలు ప్రాంతాలకు చెందిన కళాకారులు వనసమారాధనలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కళారంగంపై మక్కువతో మధిరలో ప్రతి ఏటా కళాపరిషత్ అధ్యక్షుడు గద్దం సుబ్బారావు ప్రతి ఏడాది కళాకారులతో వనసమారాధన నిర్వహించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో క్లబ్ గౌరవాధ్యక్షుడు పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, నాయకులు సూరంశెట్టి కిషోర్, కర్నాటి రామారావు, సీనియర్ కళాకారులు గద్దం లాలయ్య, బాబ్జి, పాపారావు పాల్గొన్నారు.



భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా నియమితులైన దేవీ ప్రసన్నను సన్మానిస్తున్న కాంగ్రెస్, సీపీఐ నాయకులు

# పార్టీని నమ్ముకున్న వారికే పదవులు

» ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి

» డీసీసీ అధ్యక్షురాలు దేవీ ప్రసన్నకు అభినందన

» సన్మానించిన కాంగ్రెస్, సీపీఐ నాయకులు

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, నవంబరు23(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారికే పదవులు వరిస్తాయని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి అన్నారు. భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా నియమితులైన తోట దేవీ ప్రసన్నకు ఆదివారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేసి.. అభినందించారు. అదేవిధంగా కొత్తగూడెంలో దేవీ ప్రసన్నకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ , సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషాలు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం దేవీ ప్రసన్న ఎన్నో పోరాటాలు, కార్యక్రమాలు చేశారన్నారు. భద్రాద్రిలో పార్టీ బలపడేందుకు ఆమె నాయకత్వం కీలకమని అభినందనలు తెలిపారు. అనంతరం దేవీ ప్రసన్న మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు ఇచ్చిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసు, మందా హనుమంతు, తూము చౌదరి, బాణోత్ కృష్ణ, గౌస్‌పాషా, రాయల శాంతయ్య, పెదబాబు, పూజెం శ్రీనివాస్, బండ వెంకటేశ్వరరావు, అఫ్సర్‌ఖాన్, అంతడపుల కృష్ణ, లక్ష్మణ్, ముద్దంగుల శేఖర్, ఉయ్యూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఓసీ ఏర్పాటుపై సింగరేణి మల్లగుల్లాలు

(5వ పేజీ తరువాయి)

కొంతమేర ఇబ్బందులు తలెత్తడంతో పాటు నూతన ఓసీ ద్వారా ఉత్పత్తి అయ్యే బొగ్గును కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ, ప్రయివేట్‌కంపెనీలు ముందుకు రాకపోడం వంటి ప్రధాన కారణాలతో ఓసీ ఏర్పాటుపై సింగరేణి యాజమాన్యం తగిన ఆసక్తి కనబర్చడం లేదని అధికారులు పేర్కొంటున్నారు. అయితే సింగరేణి ఓసీ ఏర్పాటు కోసం ఇప్పటికే సుమారు రూ. 5కోట్ల నుంచి 10 కోట్ల వరకు ఖర్చు చేసిందని అధికారులు ప్రకటించారు. నూతన ఓసీ నుంచి ఓబీ, బొగ్గు తరలింపు కోసం రూ. 4.7 కోట్లతో రహదారులు, బ్రిడ్జీలు, బుగ్గవాగుపై బ్రిడ్జి నిర్మాణం, కారేపల్లి రహదారిపై అండర్ బ్రిడ్జి నిర్మాణం, ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల్లో రహదారులు, కమ్యూనిటీ హాళ్లు వంటి అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేసింది. ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు చేసినప్పటికీ.. ఓసీ ప్రాజెక్టును తీసుకొస్తే బొగ్గును అమ్మలేమనే మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నట్లు అనధికారికంగా అధికారులు పేర్కొంటున్నారు.

● నూతన ఓసీతోనే ఏరియాకు మనుగడ

బొగ్గు గనుల పుట్టిల్లు అయిన ఇల్లెందు ఏరియాలో సింగరేణి మనుగడ సాగాలంటే నూతనంగా జేకేఓసీ (రొంపేడుఓసీ) ఏర్పాటు కావాలి. ఇప్పటి వరకు ఇల్లెందులో సాగిన జేకే5ఓసీ ప్రస్తుతం మూసివేయగా.. కేవలం కోయగూడెం ఓసీ మాత్రమే బొగ్గు ఉత్పత్తి సాగుతోంది. ఇల్లెందు ఏరియాకు కేవలం ఒకే ఒక్క కోయగూడెం ఓసీ ఉండడంతో.. ఏరియా మనుగడ ప్రశ్నార్థకంగా మారడంతో మూసివేసిన ఓసీ కార్మికులను ఇప్పటికే ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. ఇంకా కొంతమంది తప్పనిసరి పనులు చేసే ఉద్యోగులు మాత్రమే మిగిలి ఉన్నారు. ఏ కారణంతోనైనా నూతనంగా ఓసీ ఏర్పాటు చేయకపోతే ఇల్లెందు ఏరియాను కొత్తగూడెం ఏరియా పరిధిలోకి తీసుకు పోవాలనే ప్రతిపాదనలను సింగరేణి యాజమాన్యం గతంలోనే సిద్ధం చేసినట్లుగా కార్మిక సంఘాల నాయకులు వాపోతున్నారు. నూతన ఓసీలో కీలకంగా ఉన్న పరిహారంపై పూర్తిగా ఆధారపడి ఉన్నట్లుగా అధికారులు పేర్కొంటున్నారు. రూ.85 కోట్ల పరిహారం చెల్లిస్తే అంత స్థాయిలో సింగరేణికి లాభాలు లేదా నష్టాలు ఉంటాయనే అవగాహనతో అధికారులు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. జీ గ్రేడ్ బొగ్గును కొనుగోలుదారులు ఇష్టపడటం లేదని.. దేశంలోని ఇతర ప్రాంతాల్లో గల బొగ్గు గనుల నుంచి తక్కువ వ్యయంతోనే బొగ్గును ప్రయివేట్, ప్రభుత్వ కంపెనీలు కొనుగోలు చేయడం కూడా నూతన ఓసీ ఏర్పాటుకు అడ్డంకిగా మారుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

### ప్రజలు సహకరిస్తేనే ఓసీ ఏర్పాటు

ఇల్లెందు ఏరియా డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారం

జేకే ఓసీ ఏర్పాటుకు విజయలక్ష్మినగర్, తిలక్‌నగర్ ప్రాంతాల ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలి. వారు సహకరిస్తేనే నూతన ఓసీకి మార్గం సుగమం అవుతుంది. సింగరేణి యాజమాన్యం ఓసీ తీసేందుకు సిద్ధంగా ఉంది. కానీ నిర్వాసితుల సహకారం ఎంతో అవసరం. సింగరేణి మనుగడ నిర్వాసితుల సహకారంపైనే ఆధారపడి ఉంది.

# రిజర్వేషన్లు ఖరారు

(5వ పేజీ తరువాయి)

సోమవారం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించనున్నారు. ప్రభుత్వం రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపిస్తే.. అన్ని జిల్లాల నుంచి రిజర్వేషన్ల ప్రక్రి య నివేదికలు అందగానే ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్‌ను విడు దల చేయనుంది.

● జిల్లా అధికారులు నిర్ధేశించిన ప్రకారం వివరాలు ఇలా..

జిల్లాలో 571 పంచాయతీలకు మొత్తం 99 షెడ్యూల్ ట్రైబ్స్‌లో (ఏజెన్సీ ప్రాంతంలో) 48 స్థానాలు మహిళలకు, 51 పురుషులు / మహిళలకు కేటాయించారు. 100 శాతం గిరిజన పంచాయతీలు 11 లో 3 మహిళలకు, 8 పురుషులు /మహిళలకు కేటాయించారు. మైదా న ప్రాంతంలోని 461 పంచాయతీల్లో 61 షెడ్యూల్ ట్రైబ్స్, గిరిజన తం డాలకు కేటాయించారు. వీటిలో మహిళలకు 25, జనరల్‌కు 36 కేటా యించారు. వీటిలో ఎస్సీలకు మెత్తం 110 కేటాయించగా.. మహిళలకు 48, జనరల్‌కు 62 కేటాయించారు. అలాగే బీసీలకు మొత్తం 54 కేటా యించగా.. మహిళలకు 24, జనరల్‌కు 30 కేటాయించారు. జనరల్ స్థానాలు 236కు గాను మహిళలకు 112, జనరల్‌కు 124 కేటాయిం చారు. జిల్లాలో మొత్తం 571 పంచాయతీలకు మహిళలకు 260, జనరల్‌కు 311 కేటాయించారు.

● పంచాయతీల వారీగా 5214 వార్డులకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. వీటిలో షెడ్యూల్ ప్రాంతంలోని 99 జీపీలకు గాను 591 వార్డులను ఎస్టీలకు కేటాయించారు. వీటిలో 279 మహిళలకు, 312 జనరల్‌కు కేటాయించారు. వంద శాతం గిరిజన పంచాయతీల్లో 84 ఉండగా.. వాటిలో 42 మహిళలకు, 42 జనరల్‌కు కేటాయించారు. మైదాన ప్రాంతంలో పంచాయతీల్లోని 4539 వార్డులకు గాను ఎస్టీలకు 486 ఇచ్చారు. వీటిలో 194 మహిళలకు, 292 జనరల్‌కు కేటాయించా రు. ఎస్సీలకు 935 కేటాయించారు. వీటిలో మహిళలకు 376, జనరల్ కు 559 కేటాయించారు. బీసీలకు 697 వార్డులు కేటాయించారు. వీటి లో 263 మహిళలకు, 434 జనరల్‌కు ఇచ్చారు. జనరల్‌కు 2,421వార్డు లను కేటాయించారు. వీటిలో 1098 మహిళలకు, 1323 జనరల్‌కు ఇచ్చారు. మొత్తం 5214 వార్డుల్లోనూ మహిళలకు 2252, పురుషులకు 2962 వార్డులను కేటాయించారు. వీటితో జిల్లాలో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి గెజిట్ నోటిఫికేషన్‌ను కలెక్టర్ విడుదల చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సమగ్రాభివృద్ధి

పార్టీ నగర అధ్యక్షుడిని సన్మానించిన పాలేపు



దీపక్ చౌదరిని సన్మానిస్తున్న పాలేపు వెంకట రమణ

ఖమ్మం కార్పొరేషన్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): కుల మతాలు, రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు సమ గ్రాభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని నగర 44వ డివిజన్ కార్పొరేటర్ పాలేపు విజయ, కాంగ్రెస్ నాయకులు పాలేపు వెంకట రమ ణ అన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఖమ్మం నగరం వేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. ఆదివారం ఖమ్మంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్‌తో పాటు నూతనంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన నాగండ్ల దీపక్‌చౌదరిలను వేర్వేరుగా సన్మానించారు. ఈ సంద ర్భంగా పాలేపు వెంకటరమణ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపడంతో పాటు రాష్ట్రంలోనే అందమైన, ప్రశాంతమైన నగరంగా ఖమ్మం ఖ్యాతి పొందుతుందన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు ఖమ్మంలో ఓ స్థిర నివాసం కోరుకుంటున్నారంటే.. అది రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలో ఏర్పాటు చేసిన ప్రశాంతమైన వాతావరణమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సర్వం సిద్ధం!

(5వ పేజీ తరువాయి)

మూడు విడతలుగా శిక్షణ కూడా పూర్తి చేశారు.

● గ్రామాలపై నాయకుల దృష్టి

పంచాయతీ ఎన్నికలపై అన్ని రాజకీయ పక్షాలు దృష్టి సారించాయి. పంచాయతీలు, వార్డుల్లో ఎవరికి పట్టు ఉంది? ఏ సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం కల్పిస్తే ప్రయోజనం ఉంటుంది? ఏ కుటుంబ బలం ఎంత!? అన్న విషయమై వివరాలను సేకరిస్తున్నారు. అలాగే మహిళలకు రిజర్వ్ చేసిన వార్డులు, పంచాయతీల్లో అభ్యర్థుల కోసం ఇప్పటికే అన్వేషణ ప్రారంభించారు. దీంతో పాటు ప్రతి గ్రామంలోనూ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపించే స్థానిక నాయకులు, కార్యకర్తలు గణనీయంగానే ఉంటారు. వీరు కూడా మండల, నియోజకవర్గ స్థాయి నాయకులను కలిసి తమకు పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. అదే సమయంలో స్థానికంగా పలు కార్యక్రమాలు చేపడుతూ.. సందడి చేస్తున్నారు.

బీజాపూర్ అడవుల్లో..

## ఏడుగురు మావోయిస్టుల అరెస్టు

● పేలుడు పదార్థాల స్వాధీనం

చర్ల, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా అడవుల్లో ఆదివారం ఏడుగురు మావోయిస్టు పార్టీ సభ్యులను కేంద్ర బలగాలు అరెస్టు చేశాయి. వారి వద్ద నుంచి పేలుడు పదార్థాలు, వైర్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలోని భూపాలపట్నం, నైమేడ్ అడవుల్లో కోబ్రా 210 బలగాలు ఆదివారం వేర్వేరుగా కూంబింగ్ చేపట్టాయి. ఇదే క్రమంలో భూపాలపట్నం అడవుల్లో ఐదుగురు, నైమేడ్ అడవుల్లో ఇద్దరు మావోయిస్టులు.. మొత్తంగా ఏడుగురు సభ్యులను అరెస్టు చేశారు. వారి వద్ద టిఫిన్ బాంబులు, డిటోనేటర్లు, కార్డెక్స్ వైర్లు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. హిడ్మా ఎన్‌కౌంటర్ నేపథ్యంలో నిరసన తెలపాలని మావోయిస్టు పార్టీ నాయకులు పిలుపునివ్వడంతో.. మావోయిస్టులు విధ్వంసం చేసేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో పట్టుబడ్డట్లు పోలీసులు తెలిపారు.

## కర్రె గుట్ట క్యాంప్‌ని సందర్శించిన అధికారులు

● మావోయిస్టుల కదలికలపై ఆరా

చర్ల, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీసుస్టేషన్ పరిధిలోని తడలప కారం గుట్ట అడవుల్లో గత కొద్ది రోజుల క్రితం కేంద్ర బలగాలు నూతన బేస్ క్యాంపుని ఏర్పాటు చేశాయి. ఆదివారం ఈ బేస్ క్యాంపుని సీఆర్‌పీఎఫ్ డీజీపీ, అదనపు డీజీపీ, నక్సల్స్ ఆపరేషన్ డీజీపీ, ఐజీ, ఎస్పీ ఇతర అధికారులు క్యాంపుని సందర్శించారు. హెలీకాప్టర్‌లో అక్కడికి చేరుకున్న అధికారులకు సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం అక్కడ పని చేస్తున్న పోలీసు అధికారులతో అధికారులు మాట్లాడారు. కర్రె గుట్ట వీస్తీర్ణం, భౌగోళిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మావోయిస్టుల కదలికలు, వాళ్ల చేస్తున్న కవ్వింపుపై ఆరా తీశారు. కర్రె గుట్టల్లో ఎంతో కఠిన పరిస్థితులు ఉన్నా.. జవాన్లు విధులు నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఆపరేషన్ కగార్‌లో భాగంగా 44 నూతన పోలీసు క్యాంపులు ఏర్పాటు చేశామని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. కర్రె గుట్టల్లో మరి కొన్ని క్యాంపులు, రోడ్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా..

(5వ పేజీ తరువాయి)

మౌలికసదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సంస్కరణలకు ఆద్యుడు, ఆర్థిక నిపుణుడు మన్మోహన్‌సింగ్ పేరును యూనివర్సిటీకి పేరు పెట్టాలని నిర్ణయించగా.. మంత్రివర్గం, అసెంబ్లీ ఆమోదించినట్లు తుమ్మల తెలిపారు. 300 ఎకరాల విస్తీర్ణం లో, జాతీయ రహదారి పక్కనే అభివృద్ధి చెందుతున్న ఈ యూనివర్సి టీ భవిష్యత్తులో ప్రపంచ స్థాయి పరిశోధనా సంస్థగా నిలువనుందన్నా రు. ప్రజా పాలన చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనలు ఖరారు చేసినట్టు తుమ్మల వివరించారు. అందులో భాగంగా డిసెంబర్ 2న యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి రానున్నారని, అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు. సమావేశానికి ముందు అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన అ న్ని విభాగాలవారు చేపట్టాల్సిన బాధ్యతలను శాఖల వారీగా వివరించారు. అనంతరం బహిరంగ సభా వేదిక, స్టేజీ నిర్మాణం, శిలాఫలకం, అతిథుల వసతి, మీడియా సెంటర్, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, కోర ం కనకయ్య, రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, పాల్వంచ డీఎస్పీ కె. సతీష్

## అందరివాడు అందెశ్రీ



అందెశ్రీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఖమ్మంచర్చికాంపౌండ్, నవంబరు23 (ఆంధ్రజ్యోతి): సహజకవి అందెశ్రీ అందరివాడని ప్రముఖ న్యూరోసర్జన్ జగదీష్ తెలిపారు. లంబాడీహక్కుల పోరాట సమితి, తెలంగాణబహుజన జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని బీకేబజార్‌లో జరిగిన అందెశ్రీ సంస్మరణ సభలో మాట్లాడారు. మంచి మనసు, మంచి మానవ సంబంధాలు సమాజంలో మనకుమంచి పేరు తెస్తాయన్నారు. లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రునాయక్ మాట్లాడుతూ పేదరికంలోపుట్టి, పేదరికంలోనే పెరిగి, ఆపేదరికంలోనే చివరిశ్వాస తీసుకుంటూ ప్రతిక్షణం తెలంగాణ గానం, తెలంగణ ప్రజల అస్తిత్వ పోరాటం చేసిన ప్రజాకవి, సహజ కవి అందెశ్రీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరనారీమణుల ఆశయసాధన సమితి జిల్లా అధ్యక్షురాల భూక్యా ఉపేంద్రబాయి, ఎస్‌కే నజీమా, నకరికంటి సంజీవరావు,హనుమంతరావు, రిటైర్డుసీఐ నాగయ్య, భూక్యా జ్యోతి, ప్రమీల, ఝాన్సీకవిత పాల్గొన్నారు.

## టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాసరావు



వేణు, శ్రీనివాసరావు

ఖమ్మంఖానాపురంహవేలి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): టీఆర్టీఎఫ్ ఖమ్మంజిల్లా అధ్యక్షుడిగా మట్టా శ్రీనివాసరావు,జిల్లా ప్రధాన కార్యదర్శిగా సింగారపు వేణును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం నగరంలోని టీఎన్జీవో భవనంలో జరిగిన ఉమ్మడి ఖమ్మంజిల్లా సంఘం కౌన్సిల్ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.అసోసియేట్ అధ్యక్షుడిగా బి.వీరేంద్ర, ఉపాధ్యక్షుడిగా బి.రమేష్, ఎన్.వెంకటేశ్వర్లు, బి.జాన్, కార్యదర్శులుగా మందుల బిక్షం,డి.శ్రీనివాస్, జి.నరసింహారావు, ఎండి ఇర్ఫాన్,రాష్ట్ర కౌన్సిలర్స్‌గా ధరావత్ రాములు, బానోత్ బాలాజీ, జమ్ముల వెంకటేశ్వర్లు, జినక శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. ఈసమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా బాధ్యులు మట్టా శ్రీనివాసరావు,సింగారపు వేణు, గట్టిగుండ్ల దుర్గయ్య, కర్నె సంపత్‌కుమార్, బి.వీరేంద్ర, మందుల బిక్షం, నుంచు బాలకృష్ణ పాల్గొన్నారు.

## సామినేని హంతకులను శిక్షించాలి

ఎర్రుపాలెం,నవంబరు23(ఆంధ్రజ్యోతి):సీపీఎంనాయకుడు సామినేని రామారావు హత్య చేసిన దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సీపీఎం మాజీ రాష్ట్ర కమిటీసభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని కామ్రేడ్ రామిశెట్టి పుల్లయ్య భవనంలో సీపీఎం సమావేశంలో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం సత్తా చాటాలన్నారు.ఈ సమావేశంలో మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, జిల్లా కమిటీసభ్యుడు దివ్వెల వీరయ్య, మండల పార్టీ కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు, గొల్లపుడి పెద్దవెంకటేశ్వరరావు, ఆంగోతు మంత్రియా, సుబ్బారెడ్డి,మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 30న కల్లూరులో యూటీఎఫ్ సమావేశం

కల్లూరు,నవంబరు23(ఆంధ్రజ్యోతి): కల్లూరులో 30న యూటీఎఫ్‌జిల్లాస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రధానకార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ఆదివారం ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిలు విజయ్‌కుమార్, రామదాసు, రామకృష్ణ, రాయల నాగేశ్వరరావు, గుర్రాల సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొండెక్కిన కోడిగుడ్డు

- రూ. 200 లకు చేరిన 30 గుడ్ల ట్రే
- నగరంలో రిటైల్‌గా గుడ్డు రూ. 8, గ్రామాల్లో రూ.10
- రోజు రోజుకూ పెరుగుతున్న ధరలు



రవాణాకు సిద్ధం చేసిన కోడిగుడ్లు( ఫైల్)

ఖమ్మంమార్కెట్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): రోజుకి ఒక గుడ్డు తింటే ఆరోగ్యంగా ఉండొచ్చని డాక్టర్లు చెబుతుంటారు.. రోజు వారి ఆహారంలో ఖచ్చితంగా ఉడికించిన గుడ్డు తినాలంటారు నిపుణులు...ఉడికించిన గుడ్లలో ఎన్నో పోషకాలు, ఎన్నో లాభాలుంటాయి. అలాంటి కోడిగుడ్డు నేడు కొండెక్కి కూర్చుంది. గుడ్డు ధర అమాంతం పెరిగింది. కొద్దిరోజులుగా డిమాండ్‌కు తగ్గ సరఫరా లేక పోవడంతో రోజురోజుకూ పెరుగుతూ వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. అసలే చలికాలం కావడంతో కోడిగుడ్లకు గిరాకీ ఎక్కువగా ఉంటుంది. శరీరంలో ఉష్ణోగ్రతలు పెంచడానికి దోహదపడుతుందని పెద్దలు చెబుతుంటారు. అందుకే ఉత్తర భారతదేశంలోని రాష్ట్రాలు అక్కడ చలిఎక్కువగా ఉండటం వల్ల కోడిగుడ్లను భారీగా ఆర్డర్లు పెడుతుంటారు. దీంతో కోడిగుడ్ల ధర అమాంతం పెరిగింది. నగరంలోని రైతుబజార్, బహిరంగ మార్కెట్‌లలో 30గుడ్లు ఉండేట్రే ఒక్కింటికి రూ.200కు, రిటైల్‌గా ఒక గుడ్డు రూ.8 అమ్ముతుండగా, దూరాన్ని బట్టి పల్లెటూర్లలో మాత్రం రూ.9 నుంచి రూ.10కి అమ్ముతున్నారు.

**గుడ్ల ధరలపై కార్తీక మాసం ఎఫెక్ట్ లేదు**

కోడి గుడ్లు ధర ఒక్కో సారి పెరగడం, తగ్గడం సాధారణం. కానీ ఎప్పుడూ కార్తీక మాసంలో కాస్త ధరలు తగ్గుముఖం పడుతుంటాయి. కానీ ఈఏడాది దానికి భిన్నంగా పరిస్థితి తయారైంది. గుడ్లధరలు కార్తీకమాసంలోనే రోజురోజుకూ పెరిగాయి. గతనెల రోజుల క్రితం వరకు రూ.6.50 పలికిన గుడ్డు ధర నేడు రూ.8లకి చేరింది. ఇక శనివారం నుంచి కార్తీక మాసం కూడా ముగిసింది. ఇక నుంచి కోడిగుడ్ల వినియోగం ఎక్కువగా ఉంటుంది. రోజుకూ పెరుగుతున్న ధరలతో వినియోగదారులు బెంబేలెత్తి పోతున్నారు.ప్రస్తుతం కోళ్లఫారాలలో ఉత్పత్తి తగ్గంతో ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. గుడ్లను ఏపీతో పాటు రాష్ట్రంలోని కరీంనగర్, వరంగల్ రంగారెడ్డి జిల్లాలతో పాటు ఇతర దూర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవడంతో రవాణా చార్జీల ధరలు అధికంగా ఉండటంతో ధరలు మరింతగా పెరుగుతున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు.

## మళ్లీ వైరాకే డీసీసీ పీఠం



వైరా, నవంబరు23 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష(డీసీసీ)పీఠం మళ్లీ వైరాకే దక్కింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడు, మిత్రుడైన గౌడ సామాజిక వర్గానికి చెందిన నూతి సత్యనారాయణ డీసీసీ అధ్యక్షుడిగా నాయమితులయ్యారు. భట్టి విక్రమార్క, సత్యనారాయణ స్వగ్రామం వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామమే. ఇద్దరూ చిన్ననాటి నుంచిమంచి మిత్రులు. ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ కొనసాగుతున్నారు. బీసీసామాజిక వర్గానికి చెందిన సత్యనారాయణను భట్టి విక్రమార్క డీసీసీ అధ్యక్షుడిగా నియమించటంలో కీలక భూమిక పోషించారు. 2016నుంచి ఇప్పటివరకు వైరాకే చెందిన భట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడు, మిత్రుడైన పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పని చేస్తున్నారు. దుర్గాప్రసాద్ స్థానంలో వైరాకే చెందిన ప్రధాన అనుచరుడైన సత్యనారాయణను డీసీసీ అధ్యక్షుడిగా నియమించటం ద్వారా ఖమ్మంజిల్లా కాంగ్రెస్‌పై భట్టి విక్రమార్క తన ఆధిపత్యాన్ని చాటుకున్నారు. 2023లో భట్టి విక్రమార్క నిర్వహించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర విజయవంతంలో అన్నీ తామే అయి వ్యవహరించిన నూతి సత్యనారాయణ, నాయుడు సత్యనారాయణ పనిచేశారు. వీరిలో నాయుడు సత్యనారాయణను రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా భట్టి నియమింపజేశారు. నూతిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా భట్టి సిఫార్సుతో నియమించారు.

## వనజీవి సినిమాలో తల్లాడ యువకులకు అవకాశం

తల్లాడ, నవంబరు23 (ఆంధ్రజ్యోతి): పద్మశ్రీ వనజీవి రామయ్యసినిమాలో నటించే అవకాశం తల్లాడ మండలం యువకులను వరించింది.వనజీవిరామయ్య బయోపిక్ కథాంశంతో ప్రకృతి పరిరక్షణ ఫిలిమ్స్ పతతా కంపై ప్రముఖహీరో బ్రహ్మ జీ నటి నాగ మణి, హీరో, హీరోయిన్లుగా దర్శకుడు వేముగంటి,నిర్మాత లింగంపల్లి చంద్రశేఖర్, సంగీత దర్శకుడు బల్లేపల్లి మోహన్, కెమేరామెన్ రమణ,గార్ల రంబా బు సారధ్యంలో వనజీవి రామయ్య సినిమాను నిర్మిస్తున్నారు. ఈనేపథ్యంలో మండలం అన్నారుగూడెంకు చెందిన దాసరి పద్మ స్మారక యువజన సమాఖ్య, మల్లవరానికి చెందిన దాసరి వీరభద్రరావు యూత్‌క్లబ్ సభ్యులకు సినిమాలో నటించే అవకాశాన్ని దర్శకుడు, నిర్మాత చంద్రశేఖర్ కలిపించారు. ఖమ్మం నేచర్ వ్యాలీలో జరిగిన సినిమా షూటింగ్‌లో పర్యావరణ పరిరక్షణ అవగాహన ర్యాలీ, వనజీవి రామయ్యకు కలెక్టర్ ద్విచక్రవాహనం బహూకరించే సన్నివేశాలను వీరితో చిత్రీకరించారు.

## ఈస్ట్‌మారేడుపల్లిలో ఘనంగా భద్రాద్రి రామయ్య కల్యాణం

భద్రాచలం,నవంబరు23(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని ఈస్ట్ మారేడుపల్లిలో ఆదివారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎ.దామోదర్ రావు, ఏఈవో శ్రవణ్‌కుమార్, ఉపప్రధాన అర్చకులు అమరవాది మురళీ కృష్ణమాచార్యులు, ముఖ్యఅర్చకుడు పొడిచేటి రామభద్రాచార్యులు, పవన్ కుమారాచార్యులు పాల్గొన్నారు. రామాయణపారాయణదారులు ఎస్టీజీ అంతర్వేది కృష్ణమాచార్యులు కల్యాణ, భద్రాద్రి ప్రాశస్త్యంను వివరించారు. భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఏఈవో భవానీరామ కృష్ణ వారి మాతృమూర్తి పుట్టినరోజు సందర్భంగా భద్రాద్రి దేవస్థానం గోశాల నిర్వహణ నిమిత్తం రూ.51,116 విరాళంగా ఇచ్చారు.



## సమాజ సంఘటనలే నా కథలకు ఆధారం

**బాల కవి ఆవుల పోతురాజు**



పోతురాజును సత్కరిస్తున్న ఎల్లూరి శివారెడ్డి

సత్తుపల్లిరూరల్,నవంబరు23(ఆంధ్రజ్యోతి): నా కుటుంబ నేపథ్యం, సమాజంలో చూసిన సంఘటనల ఆధారంగా కథలు రాసానని నాన్నే నాహీరో పుస్తకాన్ని రాసిన బాల కవి ఆవుల పోతురాజు అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తులో ఆదివారం జరిగిన కోడూరు శాంతమ్మ స్మారక బాలల సాంస్కృతికోత్సవంలో పోతురాజు బాల అతిధిగా పుస్తక రచయితగా పాల్గొని మాట్లాడారు. సత్తుపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వతరగతి చదువుతున్న పోతురాజు మాట్లాడుతూ పేదరికంలో పుట్టిన తనకు సమాజంలోని సంఘటనలు కథలు రాసేలా ప్రోత్సహించాయని చెప్పారు. బాలల సాంస్కృతికోత్సవంలో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలో పుస్తకాలు రాసిన 9మంది బాల కవులలో ఒకరిగా స్థానికుడు పోతురాజు పాల్గొని బాల కవుల సదస్సులో ప్రసంగించారు. ఈ సందర్భంగా పోతురాజును తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షకార్యదర్శులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, జే.చెన్నయ్య, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ప్రత్తిపాక మోహన్, నిర్వాహకులు గరిపెల్లి అశోక్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బొల్లేపల్లి మధుసూదనరాజు, తెలుగు ఉపాధ్యాయుని రమాదేవి వెంకటాచార్యులు పాల్గొన్నారు.

# ఎన్‌సీసీలో చేరే అవకాశం దొరకడమే అదృష్టం

**ఎన్‌సీసీ రైజింగ్ డే వేడుకలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





ప్రదర్శన ఇస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

ఖమ్మంస్పోర్ట్స్‌నవంబరు23(ఆంధ్రజ్యోతి):విద్యార్థులు నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ)లో అవకాశం దొరకడమే అదృష్టమని ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ఎస్‌ఆర్‌బీజీఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఎన్‌సీసీ దినోత్సవంలో మాట్లాడారు. ఎన్‌సీసీ కోర్సును సరైన విధానంలో ఉపయోగించుకొని భవిష్యత్‌లో ఎదిగి ఆదర్శ పౌరులుగా ఎదగాలన్నారు. దేశానికి సేవ చేసే అవకాశం దొరుకుతుందని, దేశ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 50 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో 11 బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్‌కే భద్ర, ఏవో నవీన్‌కుమార్‌యాదవ్, ఓంకార్, రాజశేఖర్,విజయ్, వైస్‌ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

## ఇద్దరు మహిళల ఆత్మహత్య

**అత్తింటి వేధింపులతో ఒకరు, అనారోగ్యంతో మరొకరు**

చింతకాని, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): అత్తింటి వేధింపులు తాళలేక మండల పరిధిలోని సీతంపేట గ్రామానికి చెందిన పిడియాల మాధవి(38) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడగా, మృతురాలు మాధవి సోదరుడు రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాధవి భర్త మస్తాన్, అత్త, ఆడబిడ్డలపై కేసు నమోదు చేశారు. అలాగే మరో ఘటనలో అనారోగ్యంతో మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన పెనుగొండ అరుణ (34) ఎలుకల మందు తీసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి మృతురాలు అరుణ సోదరి నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీరేందర్ తెలిపారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో చోరీ

తిరుమలాయపాలెం, నవంబరు23 (ఆంధ్రజ్యోతి): మండంలోని ఆంజనేయస్వామి గుడిలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆలయంలోని హుండీని తీసుకెళ్లి పగులకొట్టి దానిలోని సుమారు రూ.40వేల నగదును ఎత్తుకెళ్లారు. ఆ హుండీని గ్రామసమీపంలోని పత్తి చేలో పడేసి వెళ్లారు. దీంతో గ్రామస్థులు ఈ ఘటనకు పాల్పడింది స్థానికుల పనా లేకా దొంగలా అని అనుమానిస్తున్నారు. గ్రామంలో సీసీ కెమేరాలున్నా చోరీ జరగడం విశేషం. గ్రామంలోని సీసీ కెమేరాలు పరిశీలిస్తే చోరీకి పాల్పడిన వారిని గుర్తించవచ్చని తెలిపారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి



బాణోతు సురేష్ (ఫైల్)

కూసుమంచి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మంగలితండాలో విద్యుత్‌షాక్‌తో బాణోతు సురేష్ (40)అనేరైతు మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం సురేష్ శనివారం సాయంత్రం తన వ్యవసాయ క్షేత్రానికి విద్యుత్ మోటార్ ఆన్‌చేసేందుకు వెళ్లాడు. ఈక్రమంలో విద్యుత్ మోటా ర్ ఆన్‌కాకపోవడంతో పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి పరిశీలిస్తున్న సమయంలో విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. ఘటనను ఒక పాదచారి గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం అందించాడు. క్షతగాత్రుని వెంటనే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందాడు. మృతుడికి భార్య సైదమ్మ, కుమారుడు పవన్, కూతురు గాయత్రి ఉన్నారు. వచ్చే గురువారం 26తేదీన తన కూతురు గాయత్రి వివాహం జరుగనుండగా తండ్రి విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందడంతో కుటుంబంలో విషాదం అలుముకుంది.

## సాగర్‌కాల్వలో పడి యువకుడి గల్లంతు



దుర్గాప్రసాద్(ఫైల్)

ఏన్కూరు, నవంబరు23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మరావుపేట గ్రామానికి చెందిన యువకడు బత్తుల దుర్గాప్రసాద్(28) గ్రామ సమీపంలోని సాగర్ కాలవలోపడి గల్లంతయిన సంగటన ఆదివారం జరిగింది ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న దుర్గాప్రసాద్ మధ్యాహ్నం 3గంటల సమయంలో అతని స్నేహితులు రాయల సురేష్, కాకాటి రాజేష్‌తో కలిసి ముగ్గురు గ్రామసమీపంలోని సాగర్ కాలవలో గాలాలతో చేపలు పట్టేందుకు వెళ్లారు. రాజేష్, సురేష్‌చేపలు పడుతుండా దుర్గాప్రసాద్ మాత్రం ఈతకొట్టేందుకు సాగర్ కాలవలోకి దిగాడు. ఆ ఒడ్డుకు ఈఒడ్డుకు ఒకసారి ఈతకొట్టాడు. రెండోసారికాలవ మధ్యకురాగానే ఆయాసంతో ఈతకొట్టలేక మునుగుతున్నాడు. పక్కనే చేపలు పడుతున్న స్నేహితుడు సురేష్ గమనించి వచ్చేసరికి అప్పటికే పూర్తిగా మునిగిపోయాడు. ఎంతవెతికినా దొరకలేదు. విషయం తెలుసుకున్న ఎస్ఐ నారబోయిన సంధ్య సిబ్బందితో గాలింపుచర్యలు చేపట్టారు. అన్న ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదచేసి దర్యాప్తు చేస్తున్నారు. దుర్గాప్రసాద్‌కు భార్య ఉమారాణి, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## గుర్తుతెలియని మృతదేహానికి అంత్యక్రియలు

కొణిజర్ల, నవంబరు23 (ఆంధ్రజ్యోతి): ఈనెల 18న మండలంలోని పల్లిపాడు వైరా మధ్య జరిగని రోడ్డుప్రమాదంలో మృతిచెందిన గుర్తుతెలియని మృతదేహానికి ఆదివారం అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొణిజర్ల పోలీసులు అంత్యక్రియలు కొణిజర్ల శ్మశానవాటిక నందు నిర్వహించినట్టు ఎస్ఐ సూరజ్ తెలిపారు. మృతదేహాన్ని ఖమ్మంలో మార్చురీలో ఉంచిన మృతుడికి సంబంధించిన వారు ఎవరూ రాకపోవడంతో అన్నం ఫౌండేషన్‌కు సమాచారం ఇచ్చి వారిద్వారా అంత్యక్రియలు నిర్వహించినట్టు తెలిపారు.

# వేర్వేరు చోట్ల రోడ్డు ప్రమాదాలు

- ప్రమాదంలో మృతిచెందిన యువకుడు
- ముగ్గురు యువకులకు తీవ్రగాయాలు
- కుక్క అడ్డురావడంతో కిందపడి...
- మరో ఘటనలో ఓ గొర్రె మృత్యువాత



వరుణ్ మృతదేహం






మృతిచెందిన గొర్రె, క్షతగాత్రుడికి చికిత్స చేస్తున్న 108 సిబ్బంది

మధిర రూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మధిర మండలం ఇల్లెందులపాడు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. ఏపీలోని గుంటూరు సమీపంలోని నగరాలుకు చెందిన తాటికొండ వరుణ్(32) కార్పెంటర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మధిర ప్రాంతంలో కార్పెంటర్ పనులు చేసేందుకు సంవత్సరం క్రితం వచ్చాడు. ఇల్లెందులపాడు గ్రామంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని నివాసముంటున్నారు. ఆదివారం రాత్రి ఏడు గంటల సమయంలో దెందుకూరు గ్రామానికి చెందిన మరో కార్పెంటర్ చీమకుర్తి మనోహర్‌తో కలిసి ద్విచక్రవాహనంపై దెందుకూరు వైపు వెళ్తున్నారు. వీరు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని ఎదురుగా వచ్చిన కారు బలంగా ఢీకొట్టడంతో బైక్ నడుపుతున్న వరుణ్ అక్కడికక్కడే మృతిచెందగా వెనుక కూర్చున్న మనోహర్ తలకు తీవ్రగాయాలయ్యాయి. వరుణ్‌ను వెంటనే 108 వాహనంలో మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఢీకొట్టిన కారు ఆగకుండా వెళ్లిపోయింది. సంఘటనా స్థలంలోనే కారు నెంబర్ ప్లేటు లభ్యమైంది. కారు ఢీకొనడంతో ద్విచక్ర వాహనం నుజ్జునుజ్జు అయింది. మృతుడు వరుణ్‌కు భార్య ఉంది. మధిర టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు.

**మరో ప్రమాదాలలో ఇరువురికి గాయాలు**

సత్తుపల్లిరూరల్ : సత్తుపల్లి మండలంలో ఆదివారం చోటుచేసుకున్న వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇరువురికి గాయాలవగా గొర్రె ఒకటి మృతి చెందింది. 108సిబ్బంది గొల్లమందల కృష్ణ, శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కొత్త జగన్నాథపురంకు చెందిన కొర్సా భరత్ మరో వ్యక్తితో ద్విచక్రవాహనంపై వెళ్తుండగా చెరుకుపల్లి శివారులో గొర్రె అడ్డురాగా ప్రమాదవశాత్తూ ఢీకొన్నారు. దీంతో ఆ గొర్రె అక్కడికక్కడే మృతిచెందగా గాయపడిన భరత్‌ను 108లో ప్రథమ చికిత్స అనంతరం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. అదేవిధంగా స్థానిక మసీద్ రోడ్డుకు చెందిన సమ్మెట హేమంత్ మండలంలోని కిష్టారం నుంచి ద్విచక్రవాహనంపై స్వగ్రామం వస్తుండగా కిష్టారం వైజంక్షన్ సమీపంలో లారీ ఆఫీస్ వద్ద కుక్క అడ్డురావడంతో సెంట్రల్ డివైడర్‌ను ఢీకొనగా తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు.

## గోదావరి ఒడ్డున యాచకుడి మృతి



గుర్తుతెలియని యాచకుడి మృతదేహం

భద్రాచలం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : భద్రాచలంలోని గోదావరి నది ఒడ్డున కల్యాణకట్ట దిగువ మెట్ల వద్ద గుర్తు తెలియని యాచకుడు మృతి చెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో భద్రాచలం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించగా అతని వద్ద ఎటువంటి గుర్తింపు పత్రాలు లేవు. మృతుడి వయస్సు 65 నుంచి 70 ఏళ్ల ఉంటుందని, పింక్ కలర్ చొక్కా, బ్లాక్ రెడ్ అండ్ వైట్ పట్టీలు గల నల్లని దుప్పటి కప్పుకొని ఉన్నట్లు గుర్తించారు. గత కొంత కాలంగా బిక్షాటన చేస్తూ ఈ ప్రాంతంలోనే ఉంటున్నట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం మృతదేహాన్ని భద్రాచలం ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతదేహాన్ని గుర్తుపట్టిన వారు భద్రాచలం పోలీసులను సంప్రదించాలని కోరారు. సమాచారం తెలిసిన వారు 8712682105, 8712682106లో సంప్రదించాలని కోరారు.

## అసంఘటితరంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ముదిగొండ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): అసంఘటితరంగ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా కేంద్రప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను అమలులోకి తీసుకువచ్చిందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు తుమ్మా విష్ణువర్ధన్ ఆరోపించారు. ఆదివారం ముదిగొండ మచ్చా వీరయ్య భవనంలో నాయిని నాగలక్ష్మీ అధ్యక్షతన జరిగిన ఆరో మహాసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 8గంటల పని విధానాన్ని రద్దు చేసి 12గంటల పనివిధానాన్ని అమలులోకి తీసుకువస్తున్నారని ఈవిధానం అమలైతే కార్మికుల జీవన విధానంపై మరింత ఆర్థికభారం పడే అవకాశముందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సీఐటీయూ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా టీఎస్. కల్యాణ్, 13మందితో కలిసి కమిటీసభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నర్సింహారావు, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి కేజీబీవీ ప్రత్యేక అధికారికి ఢిల్లీలో ఘన సన్మానం






అవార్డు పొందిన సౌజన్య

కారేపల్లి నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కేజీబీవీని రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిపినందుకు గాను ఎస్‌వో ఝాన్సీ సౌజన్యను ఢిల్లీలో ఆదివారం ఖన్ అకాడమీ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి ఝాన్సీ సౌజన్యను దేశ రాజధాని ఢిల్లీలో ఖాన్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో పాఠశాలకు రాష్ట్రస్థాయిలో మంచిపేరుతో పాటు గుర్తింపు తీసుకవచ్చినందకు గాను ఆమెకు అవార్డుతో పాటు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



కొణిజర్ల, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తనికెళ్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 1987-88 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు అందరూ కలిసి ఆదివారం ఖమ్మంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భగా విద్యార్థులు నాడు విద్యనేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. వారిపాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

## అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణా

**ఆంధ్రజ్యోతి కథనంతో రంగంలోని దిగిన అటవీశాఖ**

**పుష్ప సినిమా తరహాలో ఛేజ్ చేసి పట్టుకున్న ఫారెస్టు అధికారులు**

ఆళ్లపల్లి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి); పుష్ప సినిమాలో అటవీ సంపదను స్మగ్లింగ్ చేస్తుండగా.. పోలీసు అధికారి వెంబడించిన తీరు అందరికీ తెలిసిందే.. అదే తరహాలో ఆదివారం కాచనపల్లి ఫారెస్టు అధికారులకు ఎదురైంది. ఆళ్లపల్లి, గుండాల మండలాలకు సరిహద్దుగా ఉన్న కాచనపల్లి అటవీ ప్రాంతంలో జరుగుతున్న అటవీ సంపద స్మగ్లింగ్‌పై ఈనెల 20న ఆంధ్రజ్యోతి 'నిఘా నిద్ర.. అధికారుల దర్జా' అనే శీర్షికన ఇసుక, కలప అక్రమ రవాణపై కథనం ప్రచురించింది. దీంతో కాచనపల్లి అటవీశాఖ అధికారులు స్పందించి సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఈ క్రమంలో శనివారం రాత్రి కాచనపల్లి అటవీప్రాంతం నుంచి ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో రాత్రి వేళల్లో నిఘా పెంచారు. ఇసుక అక్రమార్కులకు ఫారెస్టు అధికారులు వస్తున్న విషయం తెలియడంతో అడవిలోనికి ట్రాక్టర్లతో సహా పారిపోయేందుకు ప్రయత్నించారు. అటవీశాఖ అధికారులు వెంబడించడంతో అక్రమార్కులు చేతికి వచ్చిన పత్తి పంటను నేలమట్టం చేస్తూ అడవిలో గందరగోళం సృష్టించారు. అయినా అధికారులు వెంబడించి ఎట్టకేలకు వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసి ఇల్లందు తరలించారు. ఈ సందర్భంగా కాచనపల్లి రేంజర్ చలపతిరావు మాట్లాడుతూ.. అటవీసంపద అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తెల్లవారక ముందే తరలుతున్న ఎర్రమట్టి...



మట్టి లోడింగ్ చేస్తున్న దృశ్యం

దమ్మపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : దమ్మపేట మండలంలోని నర్సరీలకు ఎర్రమట్టిని అక్రమ రవాణాను శనివారం అర్ధరాత్రి నుంచి పెద్ద ఎత్తున సాగించారు. ఎలాంటి అనుమతులు లేకుండా పెద్దగొల్లగూడెం సమీపంలోని లంక నుంచి పెద్దసంఖ్యలో టిప్పర్లు, ఎక్స్‌కవేటర్ ద్వారా ఎర్రమట్టిని టిప్పర్లలో లోడింగ్ చేసి తరలించారు. ఈ అక్రమ రవాణా గురించి బయటకు రాకుండా ముందుస్తుగా సమాచారం అందించేందుకు కొందరు వ్యక్తులను ఏర్పాటు చేసుకొని మట్టి తోలకాలు భారీగా సాగించారు. ఒక్కొక్క మట్టి టిప్పరుకు రూ.20వేల నుంచి 25 వేలకు విక్రయించినట్లుగా ప్రచారం జరుగుతుంది. ప్రధాన రహదారిపై ఉన్న పోలీస్‌స్టేషన్ ఎదుట నుంచి ఈ మట్టి తోలకాలు జరుగుతున్న ఏ పోలీసు అధికారి పట్టించుకొక పోవటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై దమ్మపేట తహసీల్దార్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా స్పందించలేదు.

## దేశాన్ని తాకట్టు పెట్టడమే మోదీ పని: సీఐటీయూ

ఖమ్మంఅర్బన్, నవంబరు23(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని తాకట్టు పెట్టే విధానాలు అవలంభిస్తున్నారని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు ఆరోపించారు. ఆదివారం మంచికంటిహాల్‌లో జరిగిన సీఐటీయూ అర్బన్‌మండల మహాసభలో మాట్లాడారు. నాడు దేశాన్ని బ్రిటీష్ వాళ్లుపాలిస్తే నేడు పరోక్షంగా విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులు పాలిస్తున్నారని చెప్పారు. రాబోయేకాలంలో రిజర్వేషన్లు ఎత్తివేసే దిశగా మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. కార్మికుల సమస్యలపై పోరాడేది సీఐటీయూ మాత్రమే అన్నారు. కార్యక్రమంలో విక్రమ్, ఎస్కే మీరా సాహెబ్, పెరుమాళ్ల మోహన్ రావు, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ అర్బన్ మండల కన్వీనర్‌గా జనార్దన్‌ను ఎంపిక చేశారు.

## నిరాహార దీక్ష కరపత్రాల ఆవిష్కరణ

ఖమ్మంఖానాపురంహవేలి,నవంబరు23 (ఆంధ్రజ్యోతి):పీఆర్టీయూ టీఎస్‌ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చేపట్టబోయే 30గంటల నిరాహార దీక్ష కరపత్రాలను పీఆర్టీయూ భవనంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కట్టా శేఖర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా గత సంవత్సర కాలం నుంచి ఉపాధ్యాయులు వందలాదిమంది ఉద్యోగ విరమణ పొందారని, రిటైర్డ్‌అయ్యి సంవత్సరం గడిచినా కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఏవి కూడా చెల్లించకపోవడం శోచనీయమన్నారు. దీంతో ఈనెల27ఉదయంనుంచి 28 సాయంత్రం వరకు 30గంటల పాటు ఖమ్మం కలెక్టరేట్ వద్ద గల ధర్నాచౌక్‌లో నిరాహారదీక్ష నిర్వహిస్తున్నామని అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మతం పేరుతో చిచ్చుపెడుతున్న బీజేపీ

» మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ అఫ్రోజ్‌సమీనా




మాట్లాడుతున్న ఖమ్మం మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ అఫ్రోజ్‌సమీనా

ఖమ్మంఅర్బన్ నవంబరు 23(ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెడుతోందని ఖమ్మం మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ అఫ్రోజ్ సమీనా అన్నారు. స్టేషన్ రోడ్‌లో ఆదివారం జరిగిన సీఐటీయూ వన్‌టౌన్ మహాసభలో ఆమె మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని అనుసరిస్తూ మతాల మధ్య అశాంతి ఉండే విధంగా పాలన సాగిస్తోందన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ రెండూ కవల పిల్లలు అని చెప్పారు. ఆర్ఎస్ఎస్ ఆదేశాల మేరకు మైనార్టీలపై దాడులు చేస్తున్నారన్నారు. ప్రజలు ఏమి తినాలో, ఏమి ధరించాలో బీజేపీనేతలు నిర్ధారించటం హాస్యాస్పదంగా ఉందన్నారు. హిందువుల పేరుతో మతరాజకీయాలు చేస్తూ హిందూవులపై అదనపు భారాలు మోపటం ఏమిటన్నారు.ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెస్తూ దేశ ప్రజలతో బీజేపీఆటలాడుతోందన్నారు.రానున్న కాలంలో ప్రజావ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఉద్యమాలను మరింతగా రూపొందించాలన్నారు.సమావేశంలో నాయకులు వై.విక్రమ్,పెరుమాళ్ల మోహన్ రావు, ఎస్కే నాగుల మీరా, అజితా, నాగేశ్వరరావు, శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సీఐటీయూ వన్‌టౌన్ కన్వీనర్, కోకన్వీనర్లుగా పుట్టా రవి, శ్రీనువాసరావులను ఎన్నుకున్నారు.

# ధాన్యం రైతు.. ప్రైవేటుకే మొగ్గు

» ప్రభుత్వ మద్దతు ధరతో సమానంగా మార్కెట్ ధర

» అకాల వర్షాలతో భయపడుతున్న రైతులు

» పచ్చి వడ్లనే కొనుగోలు చేస్తున్న వ్యాపారులు



లారీల్లో తరలిస్తున్న ధాన్యం

కూసుమంచి, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ఈఏడాది వానాకాలంలో పండించిన ధాన్యాన్ని రైతులు ప్రైవేటు వ్యాపారులకే ఎక్కువగా విక్రయించేందుకు మొగ్గుచూపుతున్నారు. వాతావరణంలో అనూహ్య మార్పులతో అకాల వర్షాలు వస్తుండటంతో పాటు ప్రభుత్వ మద్దతుధరతో అటుఇటుగా ప్రైవేటు వ్యాపారులు అదేధరతో కొనుగోలు చేస్తుండటంతో పచ్చివడ్లనే అమ్ముజూపుతన్నారు. జిల్లాలో సాగర్ ఆయకట్టులోనూ, బోర్లు, బావులకింద సుమారు 3లక్షల ఎకరాల్లో వరిసాగుచేశారు. ప్రస్తుతం కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి.

**తేమశాతం 14-17శాతం వరకు ఉంటేనే..**

సీజన్ ఏదైనా ప్రభుత్వానికి ధాన్యం విక్రయించాలంటే రైతులకు నిబంధనలు అడ్డువస్తున్నాయి. తేమశాతం 14-17శాతం వరకు ఉంటేనే తూకాలు వేస్తున్నారు. ఇంత తేమ శాతం ఉండాలంటే ధాన్యాన్ని వారం రోజుల పాటు ఆరబెట్టాలి. ఇందుకోసం పెద్దఎత్తున పట్టాలు కిరాయికి తేవాలి. ట్రాక్టర్ సదుపాయం లేని రైతులు కూలీలను ఆశ్రయించాలి. అటు కూలీల కొరత, ఇటు పట్టా కిరాయి రైతులకు భారంగా మారింది. ఇదిలా ఉండగా ఉన్నట్టుగా వాతావరణంగా అనూహ్యమార్పులు చోటుచేసుకుంటున్నాయి. వర్షసూచన అంటేచాలు.. గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.ఒకవేళ వర్షం వస్తే అన్నీతుడిచి పెట్టుకపోతాయి. దీంతో ధాన్యం రాశులు పోసిన రైతులకు నిరీక్షణ తప్పడం లేదు. ఇన్నికష్టాలు పడేకంటే కొంత నష్టం వచ్చినా.. ప్రైవేటు వ్యాపారులకు ధాన్యంవిక్రయించేందుకే ఆసక్తి చూపుతున్నారు.

**మద్దతు ధర క్వింటాల్ రూ.2380**

ప్రభుత్వ ధరకు అటుఇటుగా మార్కెట్‌లో రైతులకు ధాన్యం ధర లభిస్తోంది. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2380 ఇస్తోంది. దీనికి రూ.500 బోనస్ ఇస్తోంది. అయితే బహిరంగ మార్కెట్‌లోనూ ఇదేధర పచ్చివడ్లకు లభిస్తోంది. ఈసారి ఎక్కువగా హెచ్ఎంటీలు, బీపీటీ, చింట్లు, కల్కి, ఆయాన్ రకాలు పండించారు.అయితే హెచ్ఎంటీలు, చింట్లు రూ.2300 నుంచి 2400వరకు ధరకు కొనుగోలు చేస్తున్నారు. బీపీటీ సుమారు రూ.2100 పలుకుతోంది. పచ్చి వడ్లు తేమ తగ్గాలంటే సుమారు 8కేజీల తరుగు వస్తుంది. ధాన్యం అరబెట్టేందుకు కూలీల ఖర్చు చెల్లించాలి. మరోవైపు వాతావరణ పరిస్థితులు రోజుకోరకంగా మారుతున్నాయి. ఇవన్నీ గమనించిన రైతులు ప్రైవేటుకు క్వింటాల్ ధర రూ.2300-రూ.2400కు విక్రయిస్తున్నారు. బోనస్ వస్తుందో లేదోననే అనుమానాలు కలుగుతున్నాయి.

## పడిపూజలో పాల్గొన్న మంత్రి తుమ్మల



ఖమ్మంకార్పొరేషన్, నవంబరు23 (ఆంధ్రజ్యోతి): మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అయ్యప్పస్వాముల పడిపూజలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం రాత్రి నగరంలోని అల్లీపురంలో భారీగా పడిపూజ నిర్వహించారు. తుమ్మల తనయుడు యుగంధర్ పాల్గొని అభిషేకం పూజలు చేశారు. వీవీపాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదుబాబు, కార్పొరేటర్ రావూరి కరుణ, గురుస్వాములు నంబూద్రి పూజలు చేశారు. 500లకుపైగా గురుస్వాములు పాల్గొనటంతో అల్లీపురంలో అయ్యప్పస్వాముల భజనలతో మారుమోగింది. కాంగ్రెస్ నాయకులు సంక్రాంతి నాగేశ్వరరావు, నల్లమల్ల ఆనంద్, మొగిలి శ్రీనివాస్‌రెడ్డి, నెల్లూరి కోటేశ్వరరావు, సామినేని సైదులు పాల్గొన్నారు.

## వైరా విద్యుత్‌శాఖ ఏడీఈగా రమేష్ కుమార్

వైరా నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : వైరా విద్యుత్‌శాఖ ఏడీఈగా యల్లవల్లి రమేష్‌కుమార్ అదివారం బాధ్యతలు చేపట్టారు. ఖమ్మం ఏడీఈ (ప్రొటెక్షన్‌గా) పనిచేస్తూ వైరాకు ప్రమోషన్‌పై వచ్చారు. గతంలో పనిచేసిన వీసీ బాబూరావు స్థానంలో వచ్చిన ఆయన డివిజనల్ ఇంజనీరుగా పూర్తి బాధ్యతలు స్వీకరించారు.

## భక్త రామదాసు కళాక్షేత్రాన్ని అభివృద్ధి చేస్తాం

» కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



మాట్లాడుతున్న కలెక్టర్



నెలనెలా వెన్నెల టైటిల్ సాంగ్ రచయిత కంచర్లను సన్మానిస్తున్న ప్రముఖులు

ఖమ్మంఖానాపురంహవేలి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): భక్తరామదాసు కళాక్షేత్రాన్ని ఆధునికరించి సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కళాక్షేత్రంలో ఆదివారంరాత్రి నిర్వహించిన నెలనెల వెన్నెల 100 మాసం కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తొలుత కలెక్టర్ అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అంతరించిపోతున్న నాటక రంగాన్ని ప్రోత్సహించాలన్నారు. యువకులు మొబైల్ ఫోన్‌లోకి అతుక్కుని ఇన్స్టాగ్రామ్ రీల్స్‌కి బానిసగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పది సంవత్సరాలుగా నాటకాలను నిరంతరం నడిపిస్తున్న నిర్వాహకులను అభినందించారు. నెల వెన్నెల పేరు బాగుందని ప్రశంసించారు. కీర్తిశేషులు నాగబత్తిని మాలతి జీవిత సాఫల్య పురస్కారాలను డివిఎస్ నారాయణ, బిరెల్లి సత్యానికి అందజేశారు.కార్యక్రమంలో నెలవెన్నెల టైటిల్ సాంగ్ రచయిత కంచర్ల శ్రీనివాస్,పెట్రోలియం రాష్ట్ర నాయకులు మోతుకూరు గోపాలరావు, కార్పొరేటర్ కమర్తపు మురళి, నాగబత్తిని భాస్కరరావు, ఈశ్వర ప్రగడ రంగనాథ్, యాంకర్ జి రవీంద్రరావు, వెంకట్రావు తదితరులను మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి కళాపరిషత్ అధ్యక్షులు నాగబత్తిని రవి అధ్యక్షత వహించగా సుబ్రహ్మణ్య కుమార్,మోటమర్రి జగన్మోహన్రావు, వేల్పుల విజేత, కార్పొరేటర్ కమర్థపు మురళి, నామ లక్ష్మీనారాయణ, వేముల సదానందం తదితరులు పాల్గొన్నారు.

**ఆలోచింపజేసిన చీకటి పువ్వు నాటిక**

భక్తరాందాస్ కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి ప్రదర్శించిన కరీంనగర్ చైతన్య కళాభారతి సమర్పించిన చీకటి పువ్వు నాటిక ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. కళాకారులు తమ కళానైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు.

# పంచాయతీ రిజర్వేషన్లు ఇలా..

తిరుమలాయపాలెం, నవంబరు23 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికలకు జిల్లా యంత్రాంగం కసరత్తు పూర్తి చేసింది. సెప్టెంబరులోనే ఎన్నికలు జరగాల్సి ఉండటంతో అధికార యంత్రాంగం చాలా మేరకు ఏర్పాట్లను అప్పుడే పూర్తి చేసుకుంది. జిల్లా పరిధిలోని 571 పంచాయతీలున్నాయి. వీటికి మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించేలా సమగ్రప్రణాళికలను సిద్ధం చేశారు. తిరుమలాయపాలెం మండలంలోని గ్రామపంచాయతీలకు ఆదివారం రిజర్వేషన్లు విడుదల చేశారు. బచ్చోడు ఎస్సీజనరల్, బచ్చోడుతండా జనరల్ మహిళ, బాలాజీనగర్ తండా జనరల్, బీరోలు ఎస్సీ జనరల్, చంద్రుతుండా జనరల్ మహిళ, దమ్మాయిగూడెం ఎస్సీ మహిళ, వెదుళ్లచెరువుఎస్టీ మహిళ, ఏలువారిగూడెం ఎస్టీ మహిళ, ఎర్రగడ్డజనరల్ మహిళ, గోల్‌తండా ఎస్టీ మహిళ, హస్నాబాద్ జనరల్ మహిళ, హైదరసాయిపేట ఎస్టీమహిళ, ఇస్లావత్‌తండా జనరల్, అజ్మీరతండా జనరల్ మహిళ, జల్లేపల్లి ఎస్సీజనరల్, జోగులపాడు ఎస్టీజనరల్, జూపెడ జనరల్, కాకరవాయి జనరల్, కేశ్వాపురం ఎస్సీజనరల్, కొక్కిరేణిజనరల్ మహిళ, లక్ష్మీదేవిపల్లి తండా జనరల్, మేడిదపల్లి జనరల్, మహ్మదాపురం ఎస్టీజనరల్, పడమటితండా జనరల్ మహిళకు కేటాయించారు. పైనంపల్లి ఎస్టీ మహిళ, పాతర్లపాడు జనరల్ మహిళ, పిండిప్రోలు ఎస్సీ మహిళ, రఘునాధపాలెం జనరల్, రాజారం ఎస్సీమహిళ, సోలిపురం జనరల్, సుబ్లేడు జనరల్‌మహిళ, సుద్దవాగుతండా ఎస్టీ జనరల్ తాళ్లచెరువు జనరల్ మహిళ, తెట్టెలపాడు ఎస్సీజనరల్, తిరుమలాయపాలెం ఎస్టీ మహిళ,తిమ్మక్కపేట జనరల్ మహిళ, తిప్పారెడ్డిగూడెం ఎస్టీజనరల్‌కు కేటాయించారు.

**కూసుమంచిలో రిజర్వేషన్లు..**

కూసుమంచి: మండలంలో 41 గ్రామపంచాయతీలుండగా రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఎస్టీలకు 12, ఎస్సీలకు 7, బీసీలకు 3, అన్‌రిజర్వ్ 19 స్థానాలకు కేటాయించారు.

**ఎస్టీ రిజర్వ్‌డ్:**

సంధ్యతండ, కోక్యాతండ, లింగారాంతండ(మహిళ), భగత్‌వీడు(మహిళ),బోడియాతండ, గైగొళ్లపల్లి(మహిళ), గుర్వాయిగూడెం,కేశ్వాపురం(మహిళ),మల్లాయిగూడెం, పాలేరు, రాజుపేట, రాజుపేట బజార్(మహిళ)

**ఎస్సీ రిజర్వ్‌డ్:**

పోచారం, నాయకన్‌గూడెం(మహిళ), గట్టుసింగారం(మహిళ), కిష్టాపురం, కూసుమంచి(మహిళ), ముత్యాలగూడెం, జుజ్జులరావుపేట,

**బీసీ రిజర్వ్‌డ్:**

కొత్తూరు, మల్లేపల్లి(మహిళ), చౌటపల్లి

**అన్ రిజర్వ్‌డ్:**

అగ్రహారం(మహిళ), అజ్మీరాహీరామాన్‌తండ(మహిళ), చేగొమ్మ, తురకగూడెం, పెరికశింగారం(మహిళ), నర్సింహులగూడెం(మహిళ), జీళ్లచెరువు, ఈశ్వరమాధారం, నేలపట్ల, జక్కేపల్లి, మునిగేపల్లి(మహిళ), జక్కేపల్లి ఎస్సీకాలనీ, అగ్రహారం, గంగబండతండ, ఎర్రగడ్డతండ, లాల్‌సింగ్‌తండా(మహిళ), ధర్మతండ, అజ్మీరాహీరామాన్‌తండ, గోరీలపాడుతండ, మంగలితండ, లోక్యాతండ, లింగారాంతండ జనరల్‌కు కేటాయించారు. దీంతో రిజర్వేషన్లు ఓ కొలిక్కి వచ్చాయి.

## లారీ కిందకు దూసుకుపోయిన కారు

ఖమ్మంక్రైం,నవంబరు23 (ఆంధ్రజ్యోతి): అతివేగంగా వచ్చి కారు లారీ కిందకు దూసుకెళ్లింది. ఈ సంఘటన నగర శివారులో ఆదివారం సాయంత్రం జరిగింది. వైరా వైపు నుంచి వస్తున్న ఓ కారు గోపాలపురం సమీపంలోకి రాగానే ముందు వెళ్తున్న లారీ కిందకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న నలుగురికి స్వల్పగాయాలు అయినట్టు తెలిసింది. బాధితులు మహబూబాబాద్ జిల్లా తొర్రూరుకు చెందిన వారిగా తెలిసింది.

## కవి రమేష్‌కు హరిదా కవితా పురస్కారం

ఖమ్మంఖానాపురంహవేలి,నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరానికి చెందిన కవి,రచయిత ప్రభుత్వ ఉపాధ్యాయుడు కటుకోఝ్వల రమేష్ ప్రతిష్ఠాత్మకమైన సరస్వతిరాజ్ హరిదాఅంతర్జాతీయ ఉత్తమ తెలంగాణ కవిత పురస్కారం 2025కు ఎంపికయ్యారు. ఈమేరకు హరిదా రచయితల సంఘం బాధ్యులు ఘనపురం దేవేందర్,సంతోష్ కుమార్ నుంచి సమాచారం అందిందని రమేష్ తెలిపారు. తెలంగాణ మాండలిక భాషలో రాసిన "ఉగ్గబట్టలేక "అనే కవితకు ఈ పురస్కారం లభించినట్లు తెలిపారు.

## వైరా ఏసీపీగా శ్రీనివాస్

వైరా నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) వైరా ఏసీపీగా పి.శ్రీనివాస్‌ను నియమిస్తూ రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారు. హైదారాబాద్ జీహెచ్‌ఎంసీ నుంచి శ్రీనివాసులును వైరా ఏసీపీగా బదిలీ చేశారు. గత మే నెలలో వైరా ఏసీపీగా సారంగపాణిని నియమిస్తూ ఇచ్చిన అటాస్మెంట్ ఉత్తర్వులను రద్దుచేసి శ్రీనివాసులును నియమించారు. వైరా ఏసీపీగా పనిచేసిన రెహమాన్ సెప్టెంబరు 30న ఉద్యోగ విరమణ చేశారు. అప్పటి నుంచి రెండు నెలలుగా వైరా ఇన్‌చార్జ్ ఏసీపీగా కల్లూరు ఏసీపీ రఘు బాధ్యతలు నిర్వహించారు. రెండు నెలల తరువాత ఎట్టకేలకు శ్రీనివాసులును ఏసీపీగా నియమిస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీచేశారు.

## 26న మహా కావడి ఉత్సవం

ఏన్కూరు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బురద రామవాపురం గ్రామంలోని అతిపురాతనమైన శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో ఈనెల 26న మహాకావడి ఉత్సవం ఘనంగా నిర్వహించడానికి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేస్తుంది. ఈమేరకు ఆలయాన్ని అందంగా అలంకరిస్తున్నారు. 250 మంది భక్తులతో ఈ ఉత్సవం 3ఏళ్లుగా నిరాటంకంగా జిల్లాలో నిర్వహించడం ప్రథమం. కావడి సేవలో పాల్గొనదలిచిన వారు రూ.516లు చెల్లించాలని కమిటీ పేర్కొంది. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరుతుంది.

## తోటి కానిస్టేబుల్ కుటుంబానికి అండ



చెక్కును అందజేస్తున్న కానిస్టేబుల్స్

కామేపల్లి, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): కామేపల్లి మండలం బాసిత్‌నగర్ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ దారావత్ బాలాజీ ఇటివల మృతి చెందాడు. 2009 బ్యాచ్‌కు సంబందించిన కానిస్టేబుల్స్ ఆకుటుంబానికి అండగా ఉండాలని అందరూ భావించారు. దీంతో అందరు కలిసి రూ.2లక్షలను వసూలు చేశారు. ఆ చెక్కును ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆకటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ కే.ఆంజనేయులు, జంపయ్య, కృష్ణ, మాధవ్, సన్నీ రవి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక

ఖమ్మంస్పోర్ట్స్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి):రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే సీనియర్ పురుషుల, మహిళల జిల్లా బాస్కెట్ బాల్ జట్లను ఆదివారం పెవిలియన్‌గ్రౌండ్ ఇండోర్‌స్టేడియంలో ఎంపిక చేశారు.ఎంపికలకు జిల్లావ్యాప్తంగా సుమా రు 90 మంది క్రీడాకారులు హాజరైనారు. ఎంపికలను కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్,నగరఅధ్యక్షుడు నాగండ్ల దీపక్‌చౌదరి ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు పాలెపు విజయవెంకటరమణ, దుద్దుకూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఖమ్మంనుంచి సూర్యలంక బీచ్‌కు ప్రత్యేక బస్సు సర్వీసు

ఖమ్మంఖానాపురంహవేలి,నవంబరు23(ఆంధ్రజ్యోతి): ఖమ్మండిపో నుంచి డీలక్స్ సర్వీసును బాపట్లలోని సూర్యలంక బీచ్‌నకు ప్రత్యేక బస్సును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ శివప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం బస్‌స్టేషన్ నుంచి నవంబరు30 ఆదివారం ఉదయం ఆరుగంటలకు బయలుదేరి సూర్యలంక బీచ్‌కు చేరుకుంటుందన్నారు. తిరిగి సాయంత్రం 6గంటలకు బీచ్ వద్ద నుంచి బయలుదేరి ఖమ్మంలో చేరుకుంటుందని తెలిపారు.ఈప్రయాణానికి పెద్దలకు రూ.1000, పిల్లలకు రూ.530 ఉంటుందని చెప్పారు. మరిన్నివివరాలకు 9136446666 ను సంప్రదించాలని తెలిపారు.

## ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత

**తుమ్మల యుగంధర్**



మాట్లాడుతున్న యుగంధర్

ఖమ్మంకార్పొరేషన్, నవంబరు23(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటుగా ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ పేర్కొన్నారు. ఆదివారం 46వ డివిజన్‌లో కార్పొరేటర్ కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. మున్నేరు పరివాహకంలో ఉన్న ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రూ.కోట్ల నిధులు కేటాయించారన్నారు. అండర్ డ్రైయినేజీ, రైల్వేవంతెన, మున్నేరు వరద రాకుండా గోడనిర్మాణం జరుగుతుందన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్‌చౌదరి, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జీ, నాలం సతీష్, సింగం అంజయ్య, తోగరు భాస్కర్,భోజడ్లసత్యానారాయణ,దయ్యాల నాగేశ్వరరావు,బాల్తేనాగేశ్వరరావు,కాటంకోమరయ్య, జెట్టి కృష్ణయ్య,కాటం యాదయ్య పాల్గొన్నారు.

## ఘనంగా మున్నూరుకాపుల వన సమారాధన

ఖమ్మంచర్చికాంపౌండ్, నవంబరు23(ఆంధ్రజ్యోతి):మున్నూరుకాపుల మహోన్నతశక్తిగా ఎదిగి అన్నిరంగాల్లో అవకాశాలను సద్వినియోగించుకోవాలని మున్నూరుకాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకుడు గుండాల కృష్ణ పేర్కొన్నారు. నగరంలోని ప్రకాష్‌నగర్‌లోని ఓ మామిడితోటలో మున్నూరుకాపుల వనసమారాధన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణ మాట్లాడుతూ రాజకీయంగా, సామాజికంగా మున్నూరుకాపులు ఎదగాలని సూచించారు. కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఇటీవల చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరుకాపులను, వివిధ డివిజన్లఅధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన కులబంధువులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మున్నూరుకాపు సంక్షేమసంఘం నాయకుడు కొత్తసీతారాములు, కనకంజనార్ధన్, మూలగుండ్ల శ్రీహరి, మెంతుల శ్రీశైలం, మలిశెట్టి వెంకటేశ్వర్లు, 33వడివిజన్ కార్పొరేటర్ తోట ఉమారాణి, యర్రా అప్పారావు, కుమ్మరికుంట్ల వెంకటనారాయణ,మాటేటి రవి,మాటేటి కిరణ్, మాటేటి రాకేష్ పాల్గొన్నారు.

# యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

» అభివృద్ధి పనుల పేరుతో దందా

» పట్టించుకోని రెవెన్యూ, మైనింగ్ అధికారులు



కాకరవాయి నుంచి తరలిస్తున్న ఇసుక

తిరుమలాయపాలెం, నవంబరు23(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు ప్రాంతాల్లో యథేచ్ఛగా అక్రమంగా ఇసుక రవాణా అవుతుంది. వీటిని అరికట్టాల్సిన అధికారులు తమకేమిపట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని పాలేరు,ఆకేరు పరివాహక ప్రాంతాల నుంచి అక్రమంగా నిత్యం ఇసుకను తరలిస్తూ దందా కొనసాగిస్తున్నారు. మండలంలోని కాకరవాయి, ముజాహిద్‌పురం,సోలిపురం,హైదరసాయిపేట, రాకాసితండా, ములకపల్లి తదితర ప్రాంతాల నుంచి ఎటువంటి అనుమతిలేకుండా ఇసుక తోడేస్తున్నారు. అడ్డుకునే వారు లేకపోవడంతో అడ్డూ అదుపులేకుండా దందా కొనసాగిస్తుంది. నిబంధనలకు పాతరవేసి వాగులను లూటీ చేస్తున్నా రెవెన్యూ మైనింగ్ అధికారులు దాడుల చేసి కేసులు పెడుతూ చేతలు దులుపుకుంటున్నారు. ఇందిరమ్మఇల్లు, ప్రభుత్వ అవసరాల కోసం అంటూసాకులు చెబుతూ ఇసుక వ్యాపారులు తప్పించుకుంటున్నారు.ఇందిరమ్మ ఇళ్లపేరుతో కూపన్లు తీసుకువచ్చి నిర్మాణం ఒకచోట జరుగుతుంటే ఇసుక విక్రయాలు మరోచోట జరుగుతున్నాయి. నిత్యం సుమారు 50 ట్రాక్టర్ల ఇసుక అక్రమంగా రవాణ చేస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగాగండిపడుతుంది.

## ఆరు గ్యారెంటీల అమలు తర్వాతే సంబరాలు జరపాలి

» మాస్‌లైన్ నగర కార్యదర్శి ప్రతాపనేని శోభ




మాట్లాడుతున్న నగర కార్యదర్శి ప్రతాపనేని శోభ

ఖమ్మంకార్పొరేషన్, నవంబరు23(ఆంధ్రజ్యోతి): ఆరుగ్యారెంటీలను 100రోజులు లోపుగా అమలు చేస్తామని రాష్ట్ర ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ రెండేళ్ల పదవికాలం పూర్తి జరిగినా హామీలను అమలు చేయలేదని ఇప్పుడు రెండేళ్లసంబరాలకు ఏలా వెళ్తారని సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ నగర కార్యదర్శి ప్రతాపనేని శోభ ఆరోపించారు. ఆదివారం కైకొండాయిగూడెంలో రామనాథం అధ్యక్షతన నిర్వహించిన పార్టీ సమావేశంలో మాట్లాడారు. మహిళలకు ఇచ్చే పింఛన్‌ను రూ.4వేలు చేయలేదన్నారు. ప్రతీ మహిళకు రూ.2వేలు భృతి హామీ ఏమైందన్నారు.పూర్తిస్థాయిలో రైతురుణ మాఫీ అమలు కాలేదన్నారు. నిరుద్యోగభృతి ఊసేలేదన్నారు. పోడు భూముల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసే విధానాలనే కాంగ్రెస్ అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుగా రాష్ట్ర ప్రజలకు వివరణ ఇచ్చిన తర్వాతనే సంబురాలు జరుపుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు సీహెచ్ శిరోమణి, లెనిన్, రమేష్, ధరణ్‌కృష్ణ, కోమరయ్య, వెంకన్న, రవి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## 25న సంయుక్త కిసాన్ మోర్చా నిరసన ర్యాలీ

సత్తుపల్లిరూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఈనెల 25న దేశవ్యాప్త పిలుపులో భాగంగా సత్తుపల్లిలో నిర్వహించే సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని అఖిలభారత ఐక్య రైతుసంఘం డివిజన్ కార్యదర్శి బీరెల్లి లాజరు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ రైతాంగానికి ఇచ్చిన హామీలని అమలు చేయాలని, వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువ జోడింపు ద్వారా వచ్చిన మిగులును రైతులకు పంచాలని కోరారు. కనీస మద్దతు ధరల చట్టం ప్రకారం ప్రభుత్వం అన్ని మండలాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మల్లు నందిని సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



పలువురికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన నందిని

బోనకల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో శనివారం రాత్రి డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని సమక్షంలో 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఆళ్లపాడు గ్రామంలో ప్రతి రహదారికి సీసీ రోడ్డు వేయడంతో పాటు చుట్టు పక్కల ఉన్న గ్రామాల లింకు రహదారులను బీటీ రోడ్లుగా మార్చి ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీని అందరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్, ఆత్మకమిటీ చైర్మన్ కర్నాటీ రామకోటేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, నాయకులు పారా వెంకట మోహన్‌రావు, తోటకూర వెంకటేశ్వరరావు, కందుల పాపారావు, బుంగా రాములు, చేబ్రోలు రమ, పారా శ్రీదేవి, మలాది లింగయ్య, దొంతెబోయిన వెంకయ్య, ఐతం రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సమక్షంలో పాటపాడిన కొణిజర్ల జాన్




వేదికపై పాట పాడుతున్న కొణిజర్లకు చెందిన జాన్

కొణిజర్ల, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ సంస్మరణ సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకాగా వారి సమక్షంలో పాట పాడే అవకాశాన్ని కొణిజర్లకు చెందిన కాల్వకట్ల జాన్ దక్కించుకున్నాడు. సినీ, జానపద గాయకుడిగా జాన్ పేరు తెచ్చుకున్నాడు జయజయహే తెలంగాణ జనని జయకేతనం అంటూ ఆలపించిన గేయంపట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, కవులు, గాయకులు ఆయనను అభినందించారు. తనకు పాట పాడే అవకాశం ఇచ్చినందుకు గాను సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెలకు, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డికి, సాంస్కృతి సారథి ఏవో విజయకు, ప్రముఖ రచయిత యశ్పాల్‌కు జాన్ కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

### టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండలరావు

బోనకల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు తమ సంఘం కృషి చేస్తుందని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండలరావు తెలిపారు. బోనకల్‌లో ఆదివారం జరిగిన సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి జర్నలిస్టులుగా పని చేస్తున్న వారికి ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులను ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబించడం సరికాదన్నారు. అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. తమ సంఘ సభ్యత్వాలను అన్ని మండలాల్లో చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, స్థానిక ప్రెస్‌క్లబ్ నాయకులు యంగల అమరయ్య, డేగల వేలాద్రి, మందా సత్యానందం, యంగల గౌతం, ఎస్‌కె.బడే, బాజీ షరీఫ్, కె.నాగేశ్వరరావు, టి.రమేష్, ఎస్‌కె.మదార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలోనే ఉండాలి

బోనకల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): విద్య, వైద్యంలు పూర్తిగా ప్రభుత్వ రంగంలోనే ఉన్నపుడే ఆరోగ్యాభివృద్ధి సాధ్యమవుతుందని పల్లె ప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షుడు పల్లా కొండలరావు తెలిపారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో అందరికీ ఆరోగ్యం సాధ్యమా? అన్న అంశంపై ఆదివారం నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం ప్రజలందరి హక్కుగా పేర్కొన్నారు. లాభాపేక్ష కోసం చేసే వ్యాపారం వలన నేడు ఆహారం కల్తీ అవడం వలన అనారోగ్యాలు పెరిగి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు చింతలచెర్వు కోటేశ్వరరావు, జొన్నలగడ్డ సునిత, బందం శ్రీనివాసరావు, కిలారు సురేష్, గుగులోతు నరేష్, అప్పాచారి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరం



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ వాసు, సూరంపల్లి రామారావు

కొణిజర్ల, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): కొణిజర్ల మండలం లయన్స్‌క్లబ్, డాక్టర్ ప్రత్యూష డెంటల్ కేర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం కొణిజర్లలోని జిల్లా పరిషత్ పాఠశాల నందు ఉచిత దంత వైద్యశిబిరాన్ని లయన్స్‌క్లబ్ డైరెక్టర్ వాసు, కొణిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ద్వారా పేదలకు విశిష్ట సేవలు అందుతున్నాయని తెలిపారు. ప్రజలు దంత వైద్యశిబిరాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మండల అధ్యక్షుడు కొణతం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రాయల నాగేశ్వరరావు, డైరెక్టర్ కళావతి, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ జయచందర్, కొణతం ఉమాశంకర్, చల్లా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## లీటర్ ఇంజన్ ఆయిల్‌పై లీటర్ పెట్రోల్ ఉచితం



వేంసూరు పీఏసీఎస్ అధ్యక్షుడు గోపాలకృష్ణ

వేంసూరు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): రైతుమేళ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంజిన్ ఆయిల్ కానీ హైడ్రోలిక్ ఆయిల్ కొనుగోలు చేసినట్లయితే పెట్రోల్, డిజిల్‌ను ఉచితంగా పొందవచ్చని వేంసూరు పీఏసీఎస్ అధ్యక్షుడు తక్కెళ్ల పాటి గోపాలకృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇండియన్ ఆయిల్ బంక్ (గ్రీన్‌ఫీల్డ్ హైవే పక్కన) వద్ద విలేకరులతో మాట్లాడుతూ 1లీటర్ ఇంజన్ ఆయిల్ లేక హైడ్రాలిక్ ఆయిల్‌పై 1లీటర్ డీజిల్ ఉచితమని, 1లీటర్ ఇంజన్ ఆయిల్ (2వీలర్)పై 1లీటర్ పెట్రోల్ ఉచితంగా ఇస్తామన్నారు. ఎన్ని లీటర్లు ఇంజన్ ఆయిల్ కొంటే అన్ని లీటర్ల పెట్రోల్, డీజిల్ ఉచితంగా అందించే సదవకాశాన్ని ఈనెల 24, 25 తేదీల్లో రైతులు, వినియోగదారులు సద్వినియోగించుకోవాలని కోరారు.

## వైరా ఏసీపీగా శ్రీనివాసులు



ఏసీపీ శ్రీనివాసులు

వైరా నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) వైరా ఏసీపీగా పీ.శ్రీనివాస్‌ను నియమిస్తూ రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారు. హైదారాబాద్ జీహెచ్‌ఎంసీ నుంచి శ్రీనివాసులును వైరా ఏసీపీగా బదిలీ చేశారు. గత మే నెలలో వైరా ఏసీపీగా సారంగపాణిని నియమిస్తూ ఇచ్చిన అటాస్మెంట్ ఉత్తర్వులను రద్దుచేసి శ్రీనివాసులును నియమించారు. వైరా ఏసీపీగా పనిచేసిన రెహమాన్ సెప్టెంబరు 30న ఉద్యోగ విరమణ చేశారు. అప్పటి నుంచి రెండు నెలలుగా వైరా ఇన్‌చార్జ్ ఏసీపీగా కల్లూరు ఏసీపీ రఘు బాధ్యతలు నిర్వహించారు. రెండు నెలల తరువాత ఎట్టకేలకు శ్రీనివాసులును ఏసీపీగా నియమిస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీచేశారు.

## ఆ రెండు గ్రామాల ఆశావహుల్లో

# రిజర్వేషన్ పరేషాన్!

**అభ్యర్థుల అన్వేషణలో పార్టీల ప్రధాన నాయకులు**
**పార్టీలకు పరీక్షగా మారనున్న అభ్యర్థుల ఎంపికలు**
**పంచాయతీల్లో పట్టు కోసం భగీరథ ప్రయత్నాలు**

బోనకల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో 22 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రధానంగా ముష్టికుంట్ల, బోనకల్, రావినూతల మేజర్ పంచాయతీలుగా ఉన్నాయి. ఈ మూడు గ్రామాల పైనే రాజకీయ పార్టీల నాయకులు తమ ఆధిపత్యం నిలుపుకునేందుకు ప్రత్యేకదృష్టి సారిస్తుంటారు. స్థానిక పోరు ఏదైనా మిగిలిన గ్రామాలకు భిన్నంగా ఈ మూడు పంచాయతీల్లో రిజర్వేషన్లతో పాటు అభ్యర్థుల ఎంపిక, పోటీ రసవత్తరంగా ఉంటుంది. స్థానిక ఎన్నికల నగారా మోగడంతో పాటు రిజర్వేషన్ల గెజిట్‌ను కలెక్టర్ విడుదల చేయడంతో పల్లెల్లో ఎన్నికల వేడి రాజుకుంది. ఐతే మండలంలోని ముష్టికుంట్ల పంచాయతీ జనరల్‌కు రిజర్వు కావడంతో అక్కడ ఆశావహులకు ఇబ్బంది లేకుండా పోయింది. కాని మండల కేంద్రమైన బోనకల్, రావినూతల జంట పంచాయతీల రిజర్వేషన్లు ఆశావహుల్లో తీవ్ర నైరాశ్యాన్ని నింపాయి. పోటీలో ఉంటామంటూ ఇప్పటి వరకు ప్రచారంలో ఉన్న వారు రిజర్వేషన్ల సమీకరణాలు కలిసి రాక పోవడంతో తమ తరుపున అభ్యర్థులను బరిలో నిలుపుకునేందుకు గానూ ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతున్నారు. కాగా రావినూతల ఎస్టీకి, బోనకల్ జనరల్ మహిళకు రిజర్వు కావడంతో అంగ, ఆర్థిక, రాజకీయ బలం ఉన్న అభ్యర్థుల అన్వేషణలో ప్రధాన పార్టీల నాయకులు నిమగ్నమయ్యారు. రెండు గ్రామాల్లో అభ్యర్థుల ఎంపిక, సమన్వయం చేయడం పార్టీలకు కత్తి మీద సాములా మారనుందన్న చర్చ జరుగుతుంది. ప్రధాన పార్టీలకు ఈ రెండు మేజర్ పంచాయతీలు కైవసం చేసుకోవడమే వారి ముందున్న ప్రధాన లక్ష్యం. ఆ మేరకు తమ పట్టు నిలుపుకునేందుకు గానూ వ్యూహాలను రచిస్తున్నారు.

## ఏకగ్రీవం కానున్న రాఘవాపురం సర్పంచ్!

### చింతకాని మండల సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు



ఏకగ్రీవం కానున్న రాఘవాపురం సర్పంచ్ మరియమ్మ

చింతకాని, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): చింతకాని మండల పరిధిలోని 26 గ్రామాలకు ప్రభుత్వం ఆదివారం రిజర్వేషన్లు ఖరారు చేసింది. జనరల్-13, బీసీ-6, ఎస్‌సీ-6, ఎస్‌టీ-1 స్థానాలు రిజర్వ్ అయ్యాయి. 12 స్థానాలు మహిళలకు రిజర్వ్ చేశారు. కొదుమూరు, పందిళ్లపల్లి, నాగులవంచ గ్రామ పంచాయతీలు బీసీ మహిళకు.. బస్వాపురం, గాంధీనగర్‌కాలనీ, రేపల్లెవాడ గ్రామ పంచాయతీలు బీసీ జనరల్‌కు రిజర్వు అయ్యాయి. రాఘవాపురం, రైల్వేకాలనీ, అనంతసాగర్ గ్రామ పంచాయతీలు ఎస్సీ మహిళకు, కోమట్లగూడెం, తిమ్మినేనిపాలెం, తిరుమలాపురం గ్రామ పంచాయతీలు ఎస్సీ జనరల్‌కు రిజర్వు అయ్యాయి. పొద్దుటూరు గ్రామ పంచాయతీ ఎస్టీ జనరల్‌కు, మత్కేపల్లి, రామకృష్ణాపురం, జగన్నాథపురం, పాతర్లపాడు, నాగిలిగొండ, సీతంపేట గ్రామ పంచాయతీలు జనరల్ మహిళకు, చింతకాని, బొప్పారం, నేరడ, లచ్చగూడెం, నర్సింహాపురం, వందనం, చిన్నమండవ గ్రామ పంచాయతీలు జనరల్‌కు రిజర్వు అయ్యాయి. ఇదిలా ఉండగా రాఘవాపురం గ్రామం ఎస్సీ మహిళకు రిజర్వు కాగా ఆ గ్రామంలో ఒకే కుటుంబం ఉండటంతో.. అందులో ఒక్కరే మహిళ కాంపెల్లి మరియమ్మ ఉండటంతో ఆమె ఏకగ్రీవంగా సర్పంచ్‌కు ఎన్నిక కానుంది.

## మధిర మండలంలో..

మధిర రూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మధిర మండలంలో గ్రామపంచాయతీ రిజర్వేషన్ల వివరాలను అధికారు లు అధికారికంగా ప్రకటించారు. మండలంలో మొత్తం 27 గ్రా మ పంచాయతీలుండగా 8 పంచాయతీలు ఎస్సీలకు, ఎస్టీ 1, బీసీలకు 4, మిగతా 14 పంచాయతీలు జనరల్, జనరల్ మహిళలకు రిజర్వయ్యాయి. గ్రామాల వారీగా రిజర్వేషన్ల వివరాలిలా ఉన్నాయి. కృష్ణాపురం ఎస్టీ, దెందుకూరు, చిలుకూరు, మర్లపాడు, మాటూరు, దేశినేనిపాలెం, ఆత్కూరు, వంగవీడు, నిధానపురం ఎస్సీలకు, ఖమ్మంపాడు, సైదిల్లీపురం, తొండలగోపవరం, మాటూరుపేట బీసీలకు, మహదేవపురం, రాయపట్నం, వెంకటాపురం, బయ్యారం, ఖాజీపురంం, నాగవరప్పాడు, నక్కలగరుబు జనరల్‌కు, ఇల్లూరు, సిరిపురం, మల్లారం, జాలిముడి, రామచంద్రాపురం, అల్లీనగరం, రొంపిమళ్ల జనరల్ మహిళలకు రిజర్వు అయ్యాయి.

## గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు

**సత్తుపల్లి నియోజకవర్గంలో 130 పంచాయతీలు**
**64 పంచాయతీలు మహిళలకు రిజర్వు**
**30ఎస్సీ, 24 ఎస్టీ, 15 బీసీ కేటగిరీలకు రిజర్వు**

సత్తుపల్లి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు ఖరారయ్యాయి. శనివారం కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల రిజర్వేషన్ల జాబితానూ, మండల పరిషత్తుల్లో వార్డుల వారీగా రిజర్వేషన్ల ముసాయిదా తయారు చేశారు. పంచాయతీల రిజర్వేషన్లను ఖరారు చేస్తూ కలెక్టర్ గెజిట్ జారీ చేశారు. దీంతో పంచాయతీల రిజర్వేషన్ల లెక్కతేలింది. సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ, వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు మండలాలుండగా మొత్తం 130 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో 30 గ్రామ పంచాయతీలు ఎస్సీ కేటగిరికి, 24 గ్రామ పంచాయతీలు ఎస్టీ కేటగిరి, 15 పంచాయతీలు బీసీ కేటగిరి, 61 గ్రామ పంచాయతీలు అన్‌రిజర్వుడుగా ఖరారయ్యాయి.

- తల్లాడ మండలంలో మొత్తం 27 గ్రామ పంచాయతీలు ఉండగా వీటిలో ఎస్సీలకు 7, ఎస్టీలకు 2, బీసీలకు 4, 14 అన్‌రిజర్వుడు స్థానాలున్నాయి. మొత్తం పంచాయతీల్లో మహిళలకు 13 రిజర్వు అయ్యాయి.
- వేంసూరు మండలంలో 26 పంచాయతీలకు గాను 7 ఎస్సీ, 2 ఎస్టీ, 4 బీసీ, అన్‌రిజర్వుడు 13 ఖరారయ్యాయి. ఈ 13 గ్రామ పంచాయతీలు మహిళలకు రిజర్వు అయ్యాయి.
- సత్తుపల్లి మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు గాను ఎస్సీ 4, ఎస్టీ 6, బీసీ 2, కాగా 9 పంచాయతీలు అన్‌రిజర్వుడ్‌గా ఉన్నాయి. మొత్తంలో మహిళలకు 10 పంచాయతీలు రిజర్వు చేశారు.
- పెనుబల్లి మండలంలో 33 గ్రామ పంచాయతీలకు గాను ఎస్సీ 5, ఎస్టీ 12, బీసీ 3, అన్‌రిజర్వుడ్‌గా 13 గ్రామ పంచాయతీలున్నాయి. మొత్తం 33లో 17 పంచాయతీలు మహిళలకు రిజర్వు అయ్యాయి.
- కల్లూరు మండలంలో 23 గ్రామ పంచాయతీలకు గాను ఎస్సీకి 7, ఎస్టీకి రెండు, బీసీకి 3 రిజర్వు అయ్యాయి. 12 పంచాయతీలు అన్‌రిజర్వుడ్‌గా ఉన్నాయి. మొత్తంగా 11 పంచాయతీలు మహిళకు రిజర్వు అయ్యాయి.

## ముదిగొండ మండలం..

ముదిగొండ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లను అధికారులు అధికారికంగా ప్రకటించారు. మండలంలోని 25గ్రామ పంచాయతీలకు సంబంధించి రిజర్వేషన్లను ప్రకటించారు. ఎస్టీ1, ఎస్సీ7, బీసీలకు 4, జనరల్‌కు 13 కేటాయించారు. బాణాపురం ఎస్టీ1, గోకినపల్లి, కమలాపురం, మేడేపల్లి, ముదిగొండ, ఎస్సీ జనరల్, ముత్తారం, పండ్రేగుపల్లి, వనంవారి క్రిష్టాపురం ఎస్సీ మహిళ, సువర్ణాపురం, వల్లభి బీసీ జనరల్, ఖానాపురం, ఎడవల్లి బీసీ మహిళ, చిరుమర్రి, గంధసిరి, కట్టకూరు, పమ్మి, పెద్దమండవ, వెంకటాపురం, మల్లన్నపాలెం జనరల్ (మహిళ/ పురుషుడు), అమ్మపేట, న్యూలక్ష్మీపురం, మాధాపురం, మల్లారం, వల్లాపురం, ఎడవల్లి లక్ష్మీపురం జనరల్ మహిళకు రిజర్వు అయ్యాయి.

## కొణిజర్ల మండలం..

కొణిజర్ల, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): కొణిజర్ల మండలానికి సంబంధించి 27గ్రామ పంచాయతీల సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారయ్యాయి. రామనర్సయ్యనగర్ (ఎస్టీ జనరల్), మల్లుపల్లి (ఎస్టీ మహిళ) తీగలబంజర(ఎస్టీజనరల్),లక్ష్మీపురం (ఎస్టీ మహిళ), సింగరాయపాలెం (ఎస్సీ జనరల్), పెద్దమునగాల(ఎస్సీ మహిళ), గుండ్రాతిమడుగు(ఎస్సీ మహిళ), కొత్తకాచారం (ఎస్సీమహిళ), అంజనాపురం (ఎస్సీ జనరల్), గుబ్బగుర్తి (బీసీ మహిళ), లింగగూడెం(బీసీ జనరల్) అమ్మపాలెం(బీసీ జనరల్), కొణిజర్ల(బీసీ మహిళ), తు మ్మలపల్లి (జనరల్), తనికెళ్ల (జనరల్ మహిళ), గద్దలగూడెం(జనరల్ మహిళ), చిన్నగోపతి(జనరల్), అన్నవరం (జనరల్), పెద్దగోపతి(జనరల్ మహిళ), కొండవనమాల(జనరల్), గోపవరం(జనరల్) సాలెంబంజర (జనరల్), చిన్నమునగాల (జనరల్), రాజ్యతండా (జనరల్ మహిళ), ఉప్పలచలక(జనరల్ మహిళ), మేకాలకుంట(జనరల్ మహిళ), బోడియాతండా (ఎస్టీ మహిళ)కు రిజర్వు అయ్యాయి.

# దేశాభివృద్ధి మహిళలతో సాధ్యం

**సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి**
**పథకంలో సమస్యలు వస్తే చెప్పండి...**
**సబ్ కలెక్టర్ అజయ్‌యాదవ్**



ఎస్‌హెచ్‌జీ సభ్యులకు చీరెలు అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, సబ్ కలెక్టర్ అజయ్‌యాదవ్

సత్తుపల్లి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): దేశం ముందడుగు వేయాలంటే మహిళలతోనే సాధ్యమని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. ఇందిరా మహిళా శక్తిలో భాగంగా ఉచిత చీరల పంపిణీ కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ అజయ్‌యాదవ్, ఎమ్మెల్యే రాగమయి ఆదివారం సత్తుపల్లి ఎమ్మార్ గార్డెన్స్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలాలకు చెందిన ఎస్‌హెచ్‌జీ సభ్యులు 36వేల మందికి అందజేశారు. మహిళల ఉన్నతి, సాధికారతను ప్రోత్సహించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. మహిళలకే అధిక ప్రాధాన్యతను ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48గంటల్లోనే ఉచిత బస్ ప్రయాణం, గృహజ్యోతి, వడ్డీలేని రుణాలు అందించి ఆడబిడ్డల కళ్లల్లో ఆనందం చూసేందుకు ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అలాగే పదేళ్లలో రేషన్‌కార్డులు రాలేదని, కొత్తగా కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా ఉక్కు మహిళ ఇందిరమ్మను మహిళాలోకం ఆదర్శంగా తీసుకోవాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. అదేవిధంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ పంపిణీ కార్యక్రమాన్ని ఎలాంటి లోపాలు లేకుండా అందజేయాలని, అర్హులైన లబ్ధిదారులకే చీరెలు అందించాలని, ఎలాంటి సమస్యలు ఉన్నా తహసీల్దార్‌తో పాటు తనకు తెలియజేయాలని కోరారు. అనంతరం సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు మండలాల్లో స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.124 కోట్ల విలువైన చెక్కును అందజేశారు. అంతకముందు 114 మందికి లబ్ధిదారులకు మంజూరైన రూ.35.79 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీవో జయశ్రీ, డీపీఎంలు ఆంజనేయులు, శ్రీనివాస్, జిల్లా యువజన క్రీడల అధికారి, నోడల్ ఆఫీసర్ సునీల్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎంలు ఎల్.జ్యోతిప్రసన్న, వీ.కల్పన, కేవీ.సుబ్బారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**
**భాగ్యనగర్ తండాలో**
**ఇందిరా మహిళ శక్తి చీరెల పంపిణీ**



భాగ్యనగర్‌తండాలో మహిళలకు చీరెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

కారేపల్లి నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పోలంపల్లి, భాగ్యనగర్ తండాల్లో మహిళలకు చీరెల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కలలను సాకారం చేసేందుకు ఇందిరామ్మ పేరుతో ప్రవేశపెట్టిన అనేక పథకాలు అమలు అవుతున్నాయని, రానున్న కాలంలో మరిన్ని పథకాలు అమలుచేస్తామన్నారు. కారేపల్లి మండలంలో మహిళల కోసం 13 వేల చీరెలను మంజూరు చేశామని, ప్రతి మహిళకు అందేలా అధికారులు చూడాలని సూచించారు. గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న చీరెలు ఎంతో నాణ్యతో తయారు చేసినవని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఏ.రమేష్, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, సీఐ నూనవత్ సాగర్, ఎస్ఐ భైరు గోపి పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైరా విద్యుత్‌శాఖ ఏడీఈగా యల్లపల్లి రమేష్ కుమార్

వైరా నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : వైరా విద్యుత్‌శాఖ ఏడీఈగా యల్లపల్లి రమేష్‌కుమార్ అదివారం బాధ్యతలు చేపట్టారు. ఖమ్మం ఏడీఈ (ప్రొటెక్షన్‌గా) పనిచేస్తూ వైరాకు ప్రమోషన్‌పై వచ్చారు. గతంలో పనిచేసిన వీసీ బాబూరావు స్థానంలో వచ్చిన ఆయన డివిజనల్ ఇంజనీరుగా పూర్తి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడానికి కృషిచేస్తానన్నారు. చిన్న బాబురావు, ఎస్.రామారావు, శ్రీనివాస్‌రావు, కిరణ్‌కుమార్, ఆనంద్ పి.సుందర్ కుమార్, వెంకటసాయి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 26న మహా కావడి ఉత్సవం

ఏన్కూరు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బురద రాఘవాపురం గ్రామంలోని అతిపురాతనమైన శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో ఈనెల 26న మహాకావడి ఉత్సవం ఘనంగా నిర్వహించడానికి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేస్తుంది. ఈమేరకు ఆలయాన్ని అందంగా అలంకరిస్తున్నారు. 250 మంది భక్తులతో ఈ ఉత్సవం 3ఏళ్లుగా నిరాటంకంగా జిల్లాలో నిర్వహించడం ప్రథమం. కావడి సేవలో పాల్గొనదలిచిన వారు రూ.516లు చెల్లించాలని కమిటీ పేర్కొంది. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరుతుంది.

## నేటి నుంచి నవగ్రహ నక్షత్ర ప్రతిష్టా మహోత్సవాలు

తల్లాడ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : తొలిసారిగా ఖమ్మంజిల్లా, తల్లాడలని రామలింగేశ్వరస్వామి వారి దేవాలయం(శివాలయం) ప్రాంగణంలో ఆదిత్యాది నవగ్రహ, 27 నక్షత్రాలు, జగద్గురు ఆదిశంకరాచార్య స్వామివార్ల ప్రతిష్టామహోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి. సోమవారం సాయంత్రం మంగళతోరణ అలంకరణ, విఘ్నేశ్వరపూజ, యాగశాల ప్రవేశం అఖండ దీపస్థాపన, మంగళవారం క్షీరాధివాసం, జలాధివాసం, మలమంత్రహోమాలు నిర్వహించనున్నట్టు ఆలయ అర్చకుడు కంచల సతీష్‌శర్మ తెలిపారు. బుధవారం నవగ్రహాలు 27నక్షత్రాలు, జగద్గురు ఆదిశంకరాచార్యులు స్వామివార్ల యంత్ర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం, సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా 16 అడుగుల సుబ్రహ్మణ్యస్వామి విగ్రహానికి మహాకుంభాభిషేకం, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం, భక్తులకు నారాయణసేవ జరుగుతాయని ఆయన వివరించారు.

## ఘనంగా సత్యసాయి జయంతి వేడుకలు



కల్లూరు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సత్యసాయి జయింతి వేడుకల దృశ్యం

కల్లూరు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) కల్లూరులోని సబ్‌కలెక్టర్ కార్యాల యంలో ఆదివారం ఘనంగా సత్యసాయిబాబా 100వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో సత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా సత్యసాయి బాబా సమాజానికి పలు రకాలుగా అందించిన సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ కార్యాలయం ఉద్యోగులు, సిబ్బందిలు పాల్గొన్నారు.

